APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శనివారం | 27 జూన్ 2026 | సంపుటి : 17 | సంచిక : 286 | పేజీలు : 12 | వెల : 5/-



## తెలంగాణకు భారీ వర్షసూచన

2లో..



## రాష్ట్రంలో పలువురు ఐఏఎస్‌ల బదిలీ

- సిఎంఓ నుంచి అజిత్ రెడ్డి ఔట్
- కొత్తగా ఇన్వెస్ట్ తెలంగాణ సివిఓగా నియామకం
- సిఎంవో ముఖ్య కార్యదర్శిగా ఎన్.శ్రీధర్
- జిఎడి ప్రధాన కార్యదర్శిగా అహ్మద్ నదీమ్
- అటవీశాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్

**హైదరాబాద్, నీలగిరివార్త :**

తెలంగాణ పాలనా విభాగంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున మార్పులు చేర్పులు చేపట్టింది. పరిపాలనను మరింత వేగవంతం చేసేదిశగా కీలక నిర్ణయం తీసుకుంటూ ఒకేసారి 13మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తాజా బదిలీలలో భాగంగా ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ఎన్.శ్రీధర్‌ను నియమించారు. అలాగే ఇప్పటివరకు సీఎంఓలో సేవలందించిన అజిత్‌రెడ్డిని అక్కడి నుంచి బదిలీ చేసి, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓగా కొత్త బాధ్యతలను అప్పగించారు. జీఏడీ ప్రధాన కార్యదర్శిగా అహ్మద్ నదీమ్ నియమితులు అయ్యారు. ఈ క్రమంలోనే పలువురు సీనియర్ అధికారులకు

మిగతా 2వ పేజీలో..



## ఈసమెత్తు ఇనుము కూడా ఇవ్వలే!

- తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ మోసం
- కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ నేత కెటిఆర్ విసుర్లు

**వికారాబాద్, నీలగిరివార్త :**

ఆరు గ్యారంటీలను వంద రోజుల్లోనే అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. వికారాబాద్ జిల్లా పరిగిలో బీఆర్ఎస్ నేతలు,

మిగతా 2వ పేజీలో..

# పాస్‌పోర్టు పనికొస్తది!

- సర్ ప్రక్రియకు పాస్‌పోర్ట్ చెల్లుబాటు
- ఆన్‌లైన్‌లోనూ నమోదు చేసుకోవచ్చు
- ఎన్నికల సంఘం కీలక ప్రకటన




**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో పాస్‌పోర్ట్ పాత్రపై కేంద్ర ఎన్నికల సంఘం గురువారం ఒక ముఖ్యమైన వివరణ ఇచ్చింది. ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోవాలన్న లేదా ప్రస్తుతం వివరాలను సవరించుకోవాలన్నా అవసరమైన 12 రకాల ధృవీకరణ పత్రాలలో పాస్‌పోర్ట్ కూడా ఒకటిగా ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ వివరణ సాధారణ ఓటర్లకు, కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునే వారికి ఎంతో ఊరటనిచ్చే అంశం. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 1967 పాస్‌పోర్ట్ చట్టాన్ని ఉటంకిస్తూ, పాస్‌పోర్ట్ అనేది కేవలం ప్రయాణ పత్రమే కానీ, అది పౌరసత్వానికి నిరూపణ కాదని పేర్కొంది. ఈ ప్రకటన సోషల్ మీడియా, రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. పాస్‌పోర్ట్ ఉన్నప్పటికీ పౌరసత్వం విషయంలో సమస్యలు వస్తాయా? ఓటర్ల జాబితాలో పాస్‌పోర్ట్ ఆధారంగా పేరు నమోదు చేయడం సాధ్యం కాదా అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమయ్యాయి. దీంతో ఎన్నికల సంఘం క్లారిటీ ఇచ్చింది. ఎన్నికల సంఘం అధికారుల ప్రకారం,ఓటర్ల జాబితాలో ఒక వ్యక్తి పేరు చేర్చడానికి ఆ వ్యక్తి భారతీయ పౌరుడై ఉండటం, నిర్ణీత వయసు కలిగి ఉండటం ప్రాథమిక సూత్రం. దీనిని నిరూపించడానికి ఓటరు నమోదు అధికారి కొన్ని పత్రాలను పరిశీలిస్తారు. ఈ పత్రాల జాబితాలో పాస్‌పోర్ట్ ఎప్పటినుంచో ఉంది. అది అలాగే కొనసాగుతుంది. " పాస్‌పోర్ట్ అనేది ఒక వ్యక్తి గుర్తింపును, నివాసాన్ని ధృవీకరించే కీలక పత్రం. ఇందులో

మిగతా 2వ పేజీలో..

## కొత్త సీఎస్.. సంజయ్ జాజు

- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం
- 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి
- జూన్ 30తో ముగియనున్న రామకృష్ణారావు పదవీ కాలం



2లో..

## డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములే

- ఈ మహమ్మారిని తరిమి కొట్టడంలో కలసి రండి
- ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు



**హైదరాబాద్, నీలగిరివార్త :**

సమాజాన్ని నాశనం చేస్తున్న డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు కీలక సందేశాన్ని ఇచ్చారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల మహమ్మారి కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా, వారి కుటుంబాలతో పాటూ

మిగతా 2వ పేజీలో..

## డ్రగ్స్ రహిత తెలంగాణ మా లక్ష్యం



- డ్రగ్స్‌పై పోరాటంలో ఈగిల్ ఫోర్స్ కృషి అసామాన్యం
- డ్రగ్స్ బారిన పడకుండా యువత జాగ్రత్త పడాలి
- ఈగిల్ ఫోర్స్ డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి

2లో..



## ఆర్ఎస్‌పి హత్యకు కుట్ర

భద్రత తగ్గించడంపై శ్రీనివాస్ గౌడ్ ఆందోళన

**హైదరాబాద్, నీలగిరివార్త :**

బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు హత్యకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవీణ్‌కుమార్ భద్రతను కుదించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రవీణ్‌కు భద్రత తొలగించాలని ఇంటెలిజెన్స్ నివేదిక ఇచ్చిందా..

మిగతా 2వ పేజీలో..

# తిరుపతికి 2 బుల్లెట్ రైళ్లు!

- హైదరాబాద్-చెన్నై మార్గం గుండా తిరుపతి వరకు
- ప్రత్యేక బుల్లెట్ రైలు లింక్ కారిడార్ ప్రతిపాదన
- ప్రతిపాదనకు లభించిన ప్రాథమిక అంగీకారం
- త్వరలోనే కార్యరూపం దాల్చనున్న ప్రాజెక్టు



**తిరుపతి, నీలగిరివార్త :**

దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన హైస్పీడ్ బుల్లెట్ రైలు ప్రాజెక్టుల మ్యాప్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కీలక కేంద్రంగా మారనుంది. హైదరాబాద్-అమరావతి-చెన్నై హైస్పీడ్ కారిడార్‌ను రాజధాని అమరావతి మీదుగా నిర్మించాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్హెచ్ఎస్ఆర్సీఎల్) సానుకూలంగా స్పందించింది. అదే సమయంలో చెన్నై-బెంగళూరు కారిడార్‌లోని చిత్తూరును, హైదరాబాద్-చెన్నై మార్గంలోని తిరుపతితో అనుసంధానించే ప్రత్యేక బుల్లెట్ రైలు లింక్ కారిడార్ ప్రతిపాదనకు సైతం ప్రాథమిక అంగీకారం లభించింది. ఈ కీలక నిర్ణయంతో దక్షిణ భారతదేశంలోని ప్రధాన నగరాలన్నీ ఒకే నెట్‌వర్క్‌తో అనుసంధానమయ్యే అద్భుత అవకాశం ఏర్పడింది. హైదరాబాద్-అమరావతి-చెన్నై హైస్పీడ్ కారిడార్ మొత్తం 760.09 కిలోమీటర్ల మేర మూడు రాష్ట్రాల మీదుగా విస్తరించనుంది. ఇందులో తెలంగాణలో 180.32 కిలోమీటర్లు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా 518.54 కిలోమీటర్ల మేర మార్గం ఉండనుంది. తమిళనాడులో 61.23 కిలోమీటర్ల మేర ఈ మార్గం సాగుతుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా మొత్తం 18 స్టేషన్లను ప్రతిపాదించారు. తెలంగాణలో హైదరాబాద్, శంషాబాద్ సహా

మిగతా 2వ పేజీలో..

## హైదరాబాద్‌లో తొలి 'డేటా సెంటర్ సిటీ'

- దేశంలోనే సరికొత్త అధ్యాయానికి నాంది
- 1,500 ఎకరాల విస్తీర్ణంలో భారీ నగరం
- వికారాబాద్ జిల్లా చేవెళ్లలో త్వరలో ఏర్పాటు
- సమగ్ర నివేదిక సిద్ధం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



**హైదరాబాద్, నీలగిరివార్త :**

సాంకేతిక రంగంలో ప్రపంచ పటంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న హైదరాబాద్ మహానగరం, ఇప్పుడు మరో సంచలన ప్రాజెక్టుకు వేదిక కాబోతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ సేవలకు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకునేందుకు భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా, కేవలం డేటా సెంటర్ల కోసమే ఒక పూర్తి 'డేటా సెంటర్ నగరాన్ని' అభివృద్ధి చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలో ఈ ప్రాజెక్ట్ దేశంలోనే ఒక సరికొత్త అధ్యాయానికి నాంది పలకనుంది. హైదరాబాద్‌కు సుమారు 55 కిలోమీటర్ల దూరంలో ఉన్న వికారాబాద్ జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో

మిగతా 2వ పేజీలో..




## అప్ప అడిగినందుకే హత్యలు

నల్లగొండ నలుగురి హత్యకేసులో వీడిన మిస్టరీ

**నల్గొండ, నీలగిరివార్త :**

నల్గొండలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురి దారుణ హత్య కేసును పోలీసులు ఛేదించారు. దంపతులతో పాటు ఇద్దరు పిల్లలను చంపింది ఒక్కడేనని నిర్ధరించారు. ఇటీవల నల్గొండ తెలంగాణ కాలనీలోని ఇంట్లో

మిగతా 2వ పేజీలో..

# 235కు చేరిన భూకంప మృతుల సంఖ్య

- క్రమంగా పెరుగుతోన్న మృతుల సంఖ్య
- ఇంకా దొరకని 40వేల మంది ఆచూకీ
- భవన శిథిలాల కింద అనేక మంది?
- వెనెజుల వ్యాప్తంగా తీవ్ర విధ్వంసం
- సహాయం కోసం పలు దేశాలు



**కారకాస్, నీలగిరివార్త డెస్క్:**

దక్షిణ అమెరికా దేశమైన వెనెజువెలాను భారీ భూకంపాలు వణికించాయి. సెకన్ల వ్యవధిలో సంభవించిన రెండు శక్తిమంతమైన భూప్రకంపనలతో దేశవ్యాప్తంగా తీవ్ర విధ్వంసం చోటుచేసుకుంది. ఈ ప్రకృతి విపత్తులో మృతుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇప్పటివరకు 235 మంది మృతిచెందినట్లు వెనెజువెలా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. మరో 4,300 మంది గాయపడినట్లు తెలిపింది. అనేక మంది భవన శిథిలాల కింద చిక్కుకుపోవడంతో సహాయక బృందాలు వారిని వెలికితీసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నాయి. అధికారుల సమాచారం ప్రకారం, ఈ వరుస భూకంపాల అనంతరం దాదాపు 40వేల మంది ఆచూకీ తెలియడం లేదు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. గల్లంతైన వారి కోసం సహాయక బృందాలు విస్తృతంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. రాజధాని కారకాస్‌తో పాటు దేశంలోని పలు ప్రధాన నగరాల్లో భూప్రకంపనలు సంభవించినప్పటికీ, తీర ప్రాంత నగరమైన లా గువేరాలో

మిగతా 2వ పేజీలో..

## ప్రైవేట్ విద్యాసంస్థల అక్రమాలపై కన్నేయాలి

- ఫీజు రియంబర్స్‌మెంట్ సకాలంలో చెల్లించాల్సిందే
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి

**హైదరాబాద్, నీలగిరివార్త :**

విద్యార్థుల నుండి భారీగా ఫీజులు వసూలు చేస్తున్న కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల తీరుపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫీజులు వసూలు చేసే కాలేజీలు కనీస విద్యా ప్రమాణాలను, వసతులను ఖచ్చితంగా పాటించాలన్నారు.గతంలో విజిలెన్స్ విభాగం సమర్పించిన నివేదికల ఆధారంగా, కనీస ప్రమాణాలు పాటించని ప్రైవేట్ కాలేజీలపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రైవేట్ కాలేజీల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలంటూ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఆదేశాలపై కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు విజయశాంతి స్పందించారు. న్యాయస్థానం ఇచ్చిన ఈ ఆదేశాలను గౌరవించి, వాటిని తూచా తప్పకుండా అమలు చేయాల్సిన

మిగతా 2వ పేజీలో..



## మొహర్రం వేడుకల్లో విషాదం

విద్యుత్ షాక్‌తో ముగ్గురు మృతి

2లో..

## తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తామంటూ మోసం

గోల్డ్‌మ్యాన్ సూర్యభాయ్‌పై పోలీస్ కేసు

2లో..

## లండన్‌లో కామారెడ్డి యువకుడి అనుమానాస్పద మృతి

మరణవార్తతో కన్నీరుమున్నీరయిన తల్లిదండ్రులు

2లో..

## ఝార్ఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- ప్రయాణికుల వ్యానును ఢీకొన్న లారీ
- ఏడుగురు అక్కడికక్కడే మృతి
- పలువురికి తీవ్ర గాయాలు

2లో..

# అంగన్వాడీ పోస్టుల భర్తీకి సంబంధించి ముఖ్య సమాచారం

**దేవరకొండ నీలగిరి వార్త**

మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో దేవరకొండ ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడీ టీచర్ మరియు హెల్పర్ పోస్టుల భర్తీకి ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నోటిఫికేషన్‌కు సంబంధించి అధికారులు విడుదల చేసిన పూర్తి వివరాలు కింద ఇవ్వబడ్డాయి:నోటిఫికేషన్ సవరణ (వయోపరిమితి):తేదీ 24/06/2026న విడుదల చేసిన నోటిఫికేషన్ నంబర్ 725/2026కు సంబంధించి ఒక ముఖ్యమైన సవరణ జారీ చేయబడింది.సవరించిన వయోపరిమితి: అభ్యర్థులు 01/07/2026 నాటికి 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి.

**ఖాళీల వివరాలు:**

మొత్తం 25 అంగన్వాడీ టీచర్ పోస్టులు.మొత్తం 71 అంగన్వాడీ హెల్పర్ పోస్టులు.దరఖాస్తు ప్రక్రియ అర్హతలు: దరఖాస్తు ప్రారంభం: ఆసక్తి గల మహిళా అభ్యర్థులు ఈ నెల 27వ తేదీ నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్హత: అభ్యర్థులు ఇంటర్మీడియట్ (10o2) ఉత్తీర్ణులై ఉండాలి.స్థానికత: అభ్యర్థి సంబంధిత అంగన్వాడీ కేంద్ర పరిధిలోని (రూరల్ అయితే గ్రామపంచాయితీ, అర్బన్ అయితే వార్డు) స్థానికురాలై ఉండాలి.నిబంధనలు: ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు వర్తిస్తాయి మరియు స్థానిక మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.



**దరఖాస్తు గడువు:**

అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను మరియు అవసరమైన ధృవపత్రాల స్కాన్ కాపీలను 10-07-2026 సాయంత్రం 5:00 గంటల లోపు సమర్పించాలి. దరఖాస్తు సమర్పించాల్సిన వెబ్‌సైట్: ఈ అవకాశాన్ని అర్హులైన మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

# జన్మదినం పురస్కరించుకొని మొక్కలు నాటిన మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్

### దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో వన మహోత్సవం

**దేవరకొండ నీలగిరి వార్త**

పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరూ పాటుపడి మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత పట్టణ ప్రజలందరిపై ఉందని దేవరకొండ మున్సిపల్ చైర్పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొనిస్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ లో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా పచ్చదనాన్ని పెంపొందించడం పర్యావరణ సమతుల్యతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఏఈ రాజు,పర్యావరణ పరిరక్షణ అధికారి శక్రు నాయక్, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్, పున్న వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్లు అఅంకూరి సుమలత రాజేష్, గుద్దేటి మాధవి సత్యం, బిజిలి అంకులమ్మ యాదయ్య, పులిజాల శ్రీనివాసులు, చేరి పెల్లి బాలరాజు, మాకం రమేష్, సాయినాథ్ రెడ్డి, మాకం సువర్ణ, పున్న యశ్వంత్ భార్గవ్, గుత్తే జవాన్ స్థానిక మహిళలు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ పుట్టినరోజు వేడుకలు





### ఆర్వో ప్లాంట్

20 వ , వార్డులోమహిళకు ఆర్వో ప్లాంట్ అందించి

పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు వార్డు ప్రజలు కార్యకర్తలు మహిళలు

పట్టణ ప్రజలకు ఐదు రూపాయలకే 20 లీటర్ల ప్యూరిఫైడ్ క్యాన్ వాటర్

జన్మదిన కానుక అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్

ప్రజా ఆరోగ్యమే పరమావధిగా

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణ ప్రజల ఆరోగ్యమే పరమవదిగా తన ప్రతి అడుగులు కొనసాగిస్తానని దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు. తన 20 వ, వార్డులో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం కోసం దేవరకొండ మున్సిపల్ చైర్పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు తన పుట్టినరోజు పురస్కరించుకొని 20 వ, వార్డులోని నాగ స్వప్న మహిళకు ఆరో ప్లాంట్ ను శుక్రవారం అందించారు. శుక్రవారం మాత్రమే ఉచితంగా అందజేస్తామని ఆ తర్వాత శనివారం నుండి ఐదు రూపాయలకే 20 లీటర్ల వాటర్ క్యాన్ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆరవ ప్లాంట్ ను తన తల్లి గారైన మాకం రత్నమ్మ చేతుల మీదుగా ప్రారంభించి మాట్లాడుతూ దేవరకొండ పట్టణ ప్రజలకు ఐదు రూపాయలకే శుద్ధి జలాలను అందించే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. తన పుట్టినరోజున ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు విద్యా సహాయం వైద్య సహాయం తో పాటు నిత్యవసర వస్తువులు అందించడం జరుగుతుందని ఈ సంవత్సరం పేదరాలైనటువంటి నాగ స్వప్న అనే మహిళకు ఆర్వో ప్లాంటు అందించడం జరిగిందని తెలిపారు. మహిళల యొక్క ఆర్థిక స్వలంబన తో పాటు విద్యా వైద్య ఆరోగ్య కార్యక్రమాలను ప్రతి సంవత్సరం తన పుట్టినరోజున చేపడుతున్నట్లు ఈ ఏడాది శుద్ధి జలాల ఆరవ ప్లాంటును మహిళకు అందించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి రైస్, కౌన్సిలర్లు ఎండి. రైస్ , ఎండి. యునుస్, ఎస్.కె నవీద్ , కేతావత్ అజయ్ చంద్ర , హనుమంతు సాయి చంద్ర గౌడ్, గుద్దేటి మాధవి సత్యం అంకురి సుమలత రాజేష్, అంకులమ్మ యాదయ్య, కో ఆప్షన్ సభ్యులు నేతల భాగ్యలక్ష్మి శ్రీనివాస్, డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, వైయస్ కరుణాకర్,మోర అశోక్, నీల హరిబాబు, గందె కృష్ణయ్య, పొన్నె బోయిన సైదులు, ముత్యాల రవి యాదవ్, పులిపాటి సన్నీ, అంజాద్, వనం ప్రభాకర్, పాషా చిలువేరు నాగరాజు, శ్రీను యాదవ్,పున్న యశ్వంత్ భార్గవ్, మాకం సువర్ణ, మాకం మహేష్, రమేష్, రఘు, పగిడిమర్రి రాధా రాణి, పుష్పమ్మ, సాయినాథ్ రెడ్డి, చేరిపల్లి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తన జన్మదినాన్ని పురస్కరించుకొని వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన తన సహచర కౌన్సిలర్లకు కోఆప్షన్ సభ్యులకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు మహిళలకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# గిరిజనుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు చారిత్రాత్మకం

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

### ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్ర

**దేవరకొండ నీలగిరి వార్త**

ఎస్టీ రిజర్వేషన్ స్వర్ణోత్సవ వేడుకల్లో" భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా, బిజినేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, గిరిజనులకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, విద్యా మరియు ఉద్యోగ అవకాశాలను కల్పించే దిశగా ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేసి చరిత్ర సృష్టించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. దూరదృష్టి కలిగిన నాయకత్వంతో మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ తీసుకున్న నిర్ణయాల ఫలితంగానే గిరిజన సమాజానికి అభివృద్ధి ద్వారాలు తెరుచుకున్నాయని పేర్కొన్నారు. గిరిజనులకు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందంజలో నిలిచిందని, అందుకే రిజర్వేషన్ల స్వర్ణోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గిరిజన సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విద్య, ఉపాధి, గృహ నిర్మాణం, మౌలిక వసతులు మరియు సంక్షేమ పథకాల అమలులో ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

గిరిజనుల అభివృద్ధి, ఆత్మగౌరవం మరియు హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తూనే ఉంటుందని, ప్రతి గిరిజన కుటుంబం అభివృద్ధి చెందే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో గిరిజన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# దేవరకొండ మండలంలో అంగన్‌వాడీ టీచర్ మరియు ఆయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల.

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలంలోని పలు గ్రామాల్లో అంగన్‌వాడీ టీచర్ ఆయా పోస్టుల భర్తీకి సంబంధించి అధికారిక నోటిఫికేషన్ విడుదలైనట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నోటీసులను అతికించడం జరిగింది.

?ఈ నియామక ప్రక్రియలో భాగంగా మైనంపల్లి, గన్యానాయక తండా, కొర్రతండా, శేరిపల్లి, రత్య తండా, చెరువు కొమ్ము తండా, శక్ర తండా మరియు దుబ్బ తండా గ్రామాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయనున్నారు.?ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్లు డి. చిట్టమ్మ, ఎం. విజయలక్ష్మి తో పాటు, ఆయా గ్రామాల గౌరవ సర్పంచ్లు పాల్గొన్నారు. అర్హత కలిగిన స్థానిక అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నోటిఫికేషన్ వివరాల కోసం సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాలను లేదా అంగన్‌వాడీ కార్యాలయాన్ని సంప్రదించాలని అధికారులు సూచించారు.









# మొహరం పండుగ మత సామరస్యానికి ప్రతీక: ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, జూన్ 26:**

మొహరం పండుగ హిందూ--ముస్లిం సోదరభావానికి, మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. చండూరు మండలం ఇడికూడ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన మొహరం పండుగ వేడుకల్లో ఆయన పాల్గొని సవారి ఎత్తి భక్తులను, గ్రామ ప్రజలను ఉత్తేజపరిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ, పీర్ల పండుగను హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడం మన సంస్కృతికి నిదర్శనమని పేర్కొన్నారు. మతాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యంగా ఉండి శాంతి, సౌభ్రాతృత్వాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఇలాంటి సంప్రదాయ పండుగలు సమాజంలో పరస్పర గౌరవం, స్నేహభావం మరింత బలోపేతం చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్ద ఎండి ఘని, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఏఎంసీ డైరెక్టర్ నలపరాజు రామలింగయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కడారి లక్ష్మణ్ యాదవ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు, మండల కార్యవర్గ సభ్యులు బండమీది వెంకన్న, సీహెచ్ ఉషయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం నవీన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు ప్రవీణ్, అన్నపాక రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# నక్క వెంకటేష్ యాదవ్ సత్తెమ్మలను సన్మానించిన యాదవ సంఘం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ అధ్యక్షుడిగా నియమితులైన నక్క వెంకటేష్ యాదవ్ సత్యమ్మ ల ను శుక్రవారం శ్రీ మద్దెలమ్మ దేవాలయంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు, గంప శశి శర్మ దంపతులచే ప్రత్యేక అర్చనలు చేయించారు.శుక్రవారం కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు వందలాదిగా యాదవ సోదరులతో పాటు పట్టణ ప్రజలు విచ్చేయగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ నక్క వెంకటేష్ యాదవ్ సత్తెమ్మ లు దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తారని ఆయనపై ఎంతో నమ్మకం ఉందని, గతంలోనే మద్దెలమ్మ దేవాలయ నిర్మాణంలో, పెద్దమ్మ దేవాలయం, పెద్ద రామాలయం ,ముత్యాలమ్మ దేవాలయాలతో ,పాటు గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కోదండ రామాలయం లాంటి దేవాలయాలకు ఆయన ట్రస్ట్ మెంబర్గా కొనసాగారని ఆ అనుభవం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయానికి ఎంతో ఉపయోగపడుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.



# షాద్‌నగర్‌లో 650 గ్రాముల గంజాయి పట్టివేత..

**నేషనల్ మార్ట్ వద్ద గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ ఇద్దరు**

**పోలీసులు, ఎస్‌ఓటి మెరుపు దాడి**

**శ్రీకాకుళం నుంచి గంజాయి తెచ్చి అమ్మకాలు..**

**నిందితులపై ఎన్‌డీపీఎస్ కేసు నమోదు**

నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్

షాద్‌నగర్ పోలీసులు, స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్‌ఓటి) సంయుక్తంగా నిర్వహించిన మెరుపు దాడిలో 650 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు.

### సంఘటన వివరాలు..

ఈ నెల 25 న షాద్‌నగర్ పట్టణంలోని నేషనల్ మార్ట్ సమీపంలో గంజాయి వినియోగం జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఆ ప్రాంతంలో దాడి చేశారు. పోలీసులను గమనించిన ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా పారిపోయేందుకు ప్రయత్నించగా, వెంటాడి పట్టుకున్నారు.

### స్వాధీనం చేసుకున్నవి!

నిందితులను తనిఖీ చేయగా వారి వద్ద నుంచి సుమారు 650 గ్రాముల గంజాయితో పాటు రెండు రెడ్‌మీ మొబైల్ ఫోన్లు లభ్యమయ్యాయి. వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

### నిందితుల వివరాలు:

1. గంగా మాడి (21) -- ప్రైవేట్ ఉద్యోగి 2. రమేష్ కుమార్ (18) -- సెక్యూరిటీ గార్డ్

విచారణలో మొదటి నిందితుడు గంగా మాడి శ్రీకాకుళం ప్రాంతం నుంచి గంజాయిని కొనుగోలు చేసి షాద్‌నగర్‌కు తీసుకొచ్చినట్లు అంగీకరించాడు. ఇద్దరూ కలిసి గంజాయి సేవించినట్లు ఒప్పుకున్నారు. కేసు నమోదు: నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం, 1985 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



### పోలీసుల హెచ్చరిక:

ఈ సందర్భంగా షాద్‌నగర్ పోలీసులు మాట్లాడుతూ, మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు వెంటనే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ఢిల్లీ వరల్డ్ పబ్లిక్ స్కూల్‌లో స్కూల్ బస్సుల భద్రత

**తనిఖీలు --**

**విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన కల్పిస్తున్న-**

**ట్రాఫిక్ పోలీస్ సిఐ శంకరయ్య సార్**

నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్

విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ షాద్‌నగర్ (ట్రాఫిక్ ) సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శంకరయ్యసార్ మరియు ట్రాఫిక్ సిబ్బంది బృందం ఢిల్లీ వరల్డ్ పబ్లిక్ స్కూల్‌లో స్కూల్ బస్సుల భద్రతా తనిఖీలు, ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల బస్సుల ఫిట్‌నెస్, రోడ్డు యోగ్యత, వాహన పత్రాలు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, అత్యవసర భద్రతా పరికరాలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే బస్సు డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్సులు మరియు ఇతర సంబంధిత పత్రాలను తనిఖీ చేశారు. ప్రతి బస్సులో విద్యార్థుల భద్రత కోసం అటెండర్లు/హెల్పర్లు విధుల్లో ఉన్నారో లేదో పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. పాఠశాల యాజమాన్యానికి రోడ్డు భద్రతపై తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పాఠశాల రవాణా భద్రతా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా బస్సు డ్రైవర్లు, అటెండర్లు విద్యార్థుల రవాణా సమయంలో అప్రమత్తంగా ఉండి, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని



ట్రాఫిక్ అధికారులు సూచించారు. విద్యార్థుల భద్రతే లక్ష్యం- స్కూల్ బస్సులపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు అని అధికారులు పేర్కొన్నారు.

# టయోటా షోరూం లో అర్బన్ క్రూజర్ ఎబెల్లా కారును లాంచ్ చేసిన మధుయాష్కి గౌడ్..!

చింతల్ కుంటలోని టాయోట షోరూం లో నూతనంగా మార్కెట్ లోకి తీసుకువచ్చిన అర్బన్ క్రూజర్ ఎబెల్లా కారును టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ శుక్రవారం ముఖ్యఅతిథిగా హాజరై లాంచ్ చేశారు. వినియోదారుల అభిరుచులకు అనుగుణంగా ఫీచర్లను అందించినప్పుడే వారి ఆదరణ పొందగలమని ఈ సందర్భంగా నిర్వాహకులకు మధుయాష్కి సూచించారు. ఆ కారులోని నూతన సాంకేతిక ఫీచర్ల గురించి నిర్వాహకులు ఆయనకు వివరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వరరెడ్డి, నాయకులు కొత్తకురుమ శివకుమార్, మేకల వీరన్న యాదవ్ , డివిజన్ అధ్యక్షులు బుడ్డా సత్యనారాయణ , మకుటం సదాశివుడు , కుట్ల నర్సింహా యాదవ్, శ్రీపాల్ రెడ్డి, శశిధర్ రెడ్డి, బద్దుల వేణుగోపాల్ యాదవ్ గారు, చెన్నగోని రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నేలపాటి రామారావు , మేఘవత్ గణేష్ నాయక్ , మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్ , నాయకులు భీమిడి రామకృష్ణారెడ్డి , సామ మహేశ్వర్ రెడ్డి , గణేష్ రెడ్డి , కంచర్ల కవిత, న్యాయవాది గంగిరెడ్డి , వేములయ్య గౌడ్ , దాము మహేందర్ యాదవ్ , బాలకృష్ణ యాదవ్




# కాళేశ్వరం బ్యారేజీల గేట్లు మూసి గోదావరిలో నీటిని నిల్వ చేయాలి

## -గోదావరిని ఎడారిగా మార్చిన పాపం రేవంత్, దుద్దిల్లదే

## -రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

## -మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

నీలగిరి వార్త:, జూన్ 26:

కాళేశ్వరం ప్రాజెక్టులోని అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లను వెంటనే మూసి వేసి గోదావరిలో నీటిని నిల్వ చేయాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మంథని గోదావరి నది ని పుట్ట మధు సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి నీ ఎడారిగా మార్చిన పాపం రేవంత్ రెడ్డి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబుదే అని అన్నారు, వాతావరణ శాఖ ముందుగానే ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉంటు ందని హెచ్చరించినప్పటికీ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు చేపట్టలేదని ఆరోపించారు. జూలై నెల ప్రారంభం కానున్నా గోదావరిలో నీటి నిల్వలు లేక ఎడారిని తలపించే పరిస్థితి ఏర్పడిందని, ప్రజలు గంగాస్నానం చేయడానికి కూడా చెలిమెలు తవ్వుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువస్తే లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని, కానీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిం చారు. రైతుల కంటే ఇసుక తవ్వకా లపైనే ప్రభుత్వం ఎక్కువ దృష్టి సారిస్తోందని కూడా విమర్శించారు. సన్న రకాల వరికి బోనస్‌ను ఏడు రకాలకే పరిమితం చేయడం వల్ల రైతులు నష్టపోతారని పేర్కొంటూ, నీటి కొరతతో ఈసారి వరి సాగు కూడా తీవ్రంగా ప్రభావితమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. తాగునీటి సమస్య కూడా తీవ్ర రూపం దాల్చుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లను తక్షణమే మూసివేసి, అవసరమైన చోట సిల్ట్ తొలగించి గోదావరిలో నీటిని నిల్వ చేసే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. రైతుల ప్రయోజనాలను విస్మరించి ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రజలే తగిన సమయంలో



సమాధానం చెబుతారని హెచ్చరించారు ,కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏగోళపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, మాచిడి రాజు గౌడ్, ఆరేపల్లి కుమార్, కనవేణ శ్రీనివాస్ యాదవ్, ఆకుల రాజబాబు, జంజర్ల శేఖర్, పుప్పాల తిరుపతి, ఆసిఫ్ ఖాన్, ఇర్ఫాన్, ఎస్ కే యాకూబ్, పెగడ శ్రీనివాస్, పోలు కనకరాజు, బోనాల నరేందర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా మొహరం వేడుకలు భక్తిశ్రద్ధలతో పీర్ల ఊరేగింపు

నాంపల్లి నీలగిరి వార్త జూన్ 26:

మండల పరిధిలోని దామెర గ్రామంలో మొహరం (పీర్ల పండుగ) వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగా యి. హిందూ-ముస్లింల ఐక్యతకు నిదర్శనంగా నిలిచే ఈ వేడుకల్లో స్థానిక ప్రజలు కులమతాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
భక్తిశ్రద్ధలతో పీర్ల ప్రతిష్ఠాపనపీర్ల చావిడీలను విద్యుత్ దీపాలు, రంగురంగుల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ముస్లిం సోదరులు సంప్రదాయబద్ధంగా పీర్లను ప్రతిష్ఠించి, ప్రత్యేక ప్రార్థనలు (ఫాతెహా) నిర్వహించారు. పీర్లను దర్శించుకునేందుకు భక్తులుమొక్కుబడుల చెల్లింపుపీర్ల సాక్షిగా తమ కోరికలు నెరవేరాలని భక్తులు ముత్యాల జొన్నలు, బెల్లం పానకం, చక్కెర, మలిద ముద్దలను నైవేద్యంగా సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ పీర్ల వద్ద దండాలు పెట్టి ఆశీస్సులు తీసుకున్నారు. ఆకట్టుకున్న ఊరేగింపులురాత్రి వేళల్లో మంగళవాయిద్యాలు, డప్పు చప్పుళ్లు, 'హుస్సేన్.. దులహా' లాల్కారీ నినాదాల మధ్య పీర్ల ఊరేగింపు వైభవంగా సాగింది. యువకులు, కర్రసాము, నిప్పుల గుండం ప్రదర్శనలు, అలాయ్ నృత్యాలతో అలరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా స్థానిక పోలీసులు ముందస్తు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తుచారు. లైట్ దాత బచ్చనబోయిన శంకర్, జంపాల బ్రదర్స్ ఈ కార్యక్రమంలో వల్లపు సైదులు లింగస్వామి,పంగ జంగయ్య, వట్టిపల్లి యాదయ్య బిక్షమయ్య లింగయ్య, తల్లోజు సాయి, వీ రమళ్ళ గణేశ్,బుషిపాక నర్సింహా పూదరి కుమార్ నక్క శ్రీరాములు, జంపాల శ్రీకాంత్ బచ్చనబోయి బిక్షమయ్య, షేక్ మైబుఇసుబ్ యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.



# 17వ వార్డులో సమగ్ర సవరణ పత్రాలు అందజేత

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న సర్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేటర్ లు దేవరకొండ పట్టణంలోని 17వ వార్డులో విస్తృతంగా ఓటరు సవరణ ఫారాలు అందజేస్తున్నారు. ఇంటింటికి వెళ్లి శుక్రవారం బిఎల్వోలు అందించారు. ప్రతి ఒక్క ఓటరు సరియైన వివరాలు అందించి బి ఎల్ వో ల కు సహకరించాలని జీపీఓ రాంరెడ్డి,సూపర్వైజర్ యాదగిరి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఆఫీసర్ పొట్ట చంద్రమౌళి,వార్డు బిఎల్ఎలు,కౌన్సిలర్ పొట్ట మధు, వైయస్ కరుణాకర్, మునిని అంజన్, ఆర్ పి షామా,మునిని ఆంజన్ పాల్గొన్నారు.



# వనస్థలిపురం లో ఘనంగా ట్రీడెంట్ మండి రెస్టారెంట్ ప్రారంభం

వనస్థలిపురం నీలగిరి వార్త:

వనస్థలిపురం కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన 'ట్రిడెంట్ మండి' రెస్టారెంట్ ను టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వశక్తితో ఎదిగేందుకు ఆసక్తి చూపడం అభినందనీయమని అన్నారు. మనస్తలిపురం పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ట్రిడెంట్ మండి రెస్టారెంట్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు .కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి , డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్ , మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వర్ణ మాధవి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు , సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# జన నేత జన్మదిన వేడుకలు

వనస్థలి పురం నీలగిరి వార్త:

బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎస్ కే డి నగర్ లోని ఆయన నివాసంలో వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డివిజన్లోని నాయకులు కార్యకర్తలు అభిమానులు విచ్చేసి ఆయనకు శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో డివిజన్ లోని కాలనీ వాసులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తప్పలు లేకుండా సర్ పూర్తి చేయాలి

## - తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, జూన్ 26 :**

తప్పలు లేకుండా సర్ పూర్తి చేయాలని తాండూరు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా తాండూరు పట్టణం బూత్ నంబర్ 119 పరిధిలోని శాంతినగర్‌లో, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నివాసంలో సంబంధిత బిఎల్ఓ అధికారి ఎం . స్వాతి ఎన్యూమరేషన్ ఫారాన్ని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను సూచించారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో నమోదు కావాలని, ఎలాంటి లోపాలు లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై తమ వివరాలను సరిచూసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్ నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం రావు , మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి, బిఎల్ఓ, బిఎల్ఎ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నాగరాజు, పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ రవి గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# సర్ పై కూకట్ పల్లి కాంగ్రెస్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం

**కూకట్ పల్లి నీలగిరి వార్త**

సర్ కార్యక్రమం నిర్వహణపై పై పార్టీ నాయకులు బ్లాక్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు మహిళా బ్లాక్ అధ్యక్షురాలు డివిజన్ మహిళా అధ్యక్షురాలతో శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శ్రీ హేమదుర్గాభవన్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ హాజరై పార్టీ నాయకులకు సలహాలు సూచనలు అందజేశారు. హోటల్ జాబితా సవరణలో నాయకులు అప్రమత్తంగా వ్యవహరించాలని నమోదు విషయంలో నాయకులు ఓటర్లకు సహకరించాలని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే నాయకుల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మీ మీ డివిజన్ల లో ప్రతి వ్యక్తి ఓటు నమోదయ్యేలా చూడాలని బండి రమేష్ సూచించారు.



# భవన నిర్మాణ కార్మికులకు అండగా ఎల్లప్పుడూ బీజేపీ ఉంటుంది.

## బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శుక్ర వారంరోజు మసీద్ బండ బీజేపీ కార్యాలయంలో శ్రీ సాయి మేస్త్రి సంఘం అధ్యక్షులు, సంఘ సభ్యులు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి కార్మికులకు అండగా ఉండాలని కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సాయి మేస్త్రి సంఘం ఏర్పాటు చేయడం పై సంతోషం వ్యక్తం చేశారు, నియోజకవవర్గంలో అందరిని కలిసి అందరూ ఒక్కటి గా ఉండాలని సూచించారు, కేంద్ర ప్రభుత్వ ఈ శ్రమ్ కార్డులు పొందడం ద్వారా 2 లక్షల వరకు ప్రమాద బీమా పొందవచ్చని, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమాయోజన సంవత్సరానికి 436 కడితే మరణించిన తదనంతరం కుటుంబం లోని నామినీకి 2 లక్షల రూపాయలు అందుతాయన్నారు. అలాగే ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన ద్వారా సంవత్సరానికి 20 రూపాయలు కడితే ప్రమాదవశాత్తూ చనిపోయిన, శాశ్వత అంగవైలక్యం వచ్చిన బీమా డబ్బులు వస్తాయని తెలియజేస్తూ ఇలా అన్ని పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూసుకుంటామని హామీ ఇచ్చారు, మీకు ఎల్లపుడు అందుబాటులో ఉంటామని ఏ కష్టం వచ్చిన భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో మాదాపూర్ కంటేస్టేడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, సంఘం అధ్యక్షులు విశ్వేశ్వర్ రావు, పూర్ణ, దీపాల కొండయ్య, రోశయ్య, వెంకటేశ్వర్లు, అంకమ్మరావు, సామ్యులు మరియు ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు



# టిఆర్ఎస్ పార్టీ లో చేరిన వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్..

## - శేరిలింగంపల్లి మియాపూర్ ల నుండి 250 మంది టిఆర్ఎస్ పార్టీలోకి

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త :**

రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆ పార్టీ కి గుడ్ బయ్ చెప్పి కల్వకుంట్ల కవిత స్థాపించిన టి ఆర్ ఎస్ లో చేరారు. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి చేదోడు వాదోడుగా ఉంటూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ బలపడటానికి ఎంతో కృషి చేసిన వాసిలీ గత కొంత కాలంగా బిఆర్ఎస్ పార్టీ కి దూరంగా ఉంటూ వచ్చాడు.కాగా ఆయన తన అనుచరులు 250 మంది కార్యకర్తలతో కలిసి తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యాలయనికి భారీ ఎత్తున తరలి వెళ్లి. ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరిన చంద్రశేఖర్ ప్రసాద్, ఆయన సతీమణి నివేదిత, రఘురాం, రవికృష్ణ ,తో పాటు పార్టీలో చేరిన వారిని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ .శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఇంతకాలం బిఆర్ఎస్ పార్టీకి ఉద్యమ సమయంలో వెన్నంటి ఉండి అహర్నిశలు కృషి చేసిన వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆయన సతీమణి నివేదిత ఆధ్వర్యంలో ఇంతమంది పార్టీలో చేరడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. పార్టీలో చేరిన కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పార్టీలో కష్టపడ్డ వారిని తాను ఎన్నడు మరువనని తెలంగాణ రక్షణ సేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అన్నారు. పార్టీ క్రమశిక్షణతో ముందుకు సాగుతుందని, గొప్ప లక్ష్యంతోనే పార్టీని నిర్మాణం చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఈ పార్టీ ఆడబిడ్డ పార్టీ నుండి పుట్టిందని ఆడపిల్లల కష్టాలు తనకు తెలుసని తెలంగాణ రాష్ట్రంలో ఉచిత వైద్య విద్య అందించాలన్నదే ఏకైక లక్ష్యమని తెలిపార.. నేడు విద్యా వైద్యం పేదవాడికి భారమై పోయిందన్నారు. ప్రభుత్వ



పాఠశాలల్లో సౌకర్యాలు ఉండవు. ప్రైవేట్ పాఠశాలలకు వెళితే అత్యధిక ఫీజులు, సర్కారు దవకానకు పోతే ఇంటికి వస్తాము రాము తెలియని పరిస్థితి, ప్రైవేటు హాస్పిటల్ కి వెళ్తే లక్షల రూపాయలు దండుకుంటున్నారు. ఈ రెండు పేదవాడి పట్ల గుదిబండగా మారిందని ఆమె అభిప్రాయపడ్డారు. తెలంగాణా రక్షణ సేన పార్టీ ప్రశ్నించే నాయకత్వం గా ఎదగాలని పిలుపునిచ్చారు. స్వాతంత్రం వచ్చి 80 ఏళ్ళు వచ్చిన నేటికీ ఇండ్ల పంపిణీ కొనసాగుతూనే ఉందన్నారు. పేదవాడికి ఇచ్చేదేమో కానీ కార్యకర్తలు నాయకులు బాగుపడుతున్నారని మండిపడ్డారు. నా రాష్ట్రం నా ఇంటి కుటుంబం లాంటిదనీ, నా ఇంటికి ఏమి కావాలో, నా రాష్ట్రానికి ఏమి కావాలో తెలిసిన వ్యక్తినని తెలిపారు.వాసిలీ చంద్రశేఖర్ ప్రసాద్ కు అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు.

# ఆర్టీసీని తక్షణమే ప్రభుత్వంలో విలీనం చేయాలి ఎమ్మెల్సీతీన్మార్ మల్లన్న

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

బహుజన వర్కర్స్ యూనియన్ చైర్మన్ శ్రీ సిహెచ్ సంపత్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష రెండవ రోజు కొనసాగుతున్న సందర్భంగా వారికి సంఘీభావంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంపత్ ముదిరాజ్, కుమార్, వీరిద్దరూ రెండు రోజులు ఆమరణ నిరాహార దీక్ష భాగంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఆర్టీసీలు ని విలీనం ముందుగా చేయాలని ఆ తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని అన్నారు.సందర్శించడం జరిగింది జి కుమార్ బహుజన వర్కర్స్ యూనియన్ జాయింట్ సెక్రెటరీ ఆమరణ దీక్షలో కూర్చోవడం జరుగుతున్నది ఈ యొక్క నిరాహార దీక్ష కార్యక్రమానికి ముఖ్య కారణం ఆర్టీసీని ప్రభుత్వంలో విలనం చేసే ఆపాయింట్ డేట్ ని వెంటనే ప్రకటించి తర్వాత యూనియన్ ఎలక్షన్లు జరపాలని ప్రధాన డిమాండ్ ను పెట్టి జరుగుతున్న ఈ ఉద్యమానికి సంఘీభావం తెలపడానికి వివిధ డిపోల నుండి వివిధ యూనియన్ నాయకులు మరియు సంఘాల నాయకులు వచ్చి సంఘీభావం తెలుపుతున్న వారందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవనీయులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పార్టీ సభ్యులు, ఆర్టీసీ నాయకులు మద్దతు తెలపడానికి ముందుకు వస్తున్న సందర్భంగా ఈ యొక్క ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తూ బహుజన వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేంతవరకు విశ్రమించకుండా ఆమరణ నిరాహార దీక్ష కొనసాగించుకుంటూ అంతిమ లక్ష్యం చేరేంతవరకు పోరాటం చేయడానికి యూనియన్ నాయకులందరూ మద్దతు



ప్రకటిస్తూ సంఘీభావం తెలుపుతున్నారు ఈ యొక్క కార్యక్రమంలో బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సాజిద్ మహమ్మద్ జనరల్ సెక్రెటరీ శ్రీ సుద్దాల సురేష్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ గౌడ రవి కిరణ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపూరి శ్రీనివాస్ , ట్రెజరర్ శ్రీ మందాడి దుర్గేష్ గౌడ్ ,ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ బట్టు రాజయ్య నాయక్ ,రిటైర్డ్ కార్మికులు మరియు బిసి సంఘ నాయకులు అధిక సంఖ్యలో సంఘీభావం తెలపడం జరిగినది

# విద్యా హక్కుకు మరో ముందడుగు

## ఐదుగురు విద్యార్థులకు ఉచిత విద్య

బండ్లగూడలో తెలంగాణ డబుల్ బెడ్‌రూమ్ జేఏసీ మరో అడుగు ముందుకు వేసింది. బుధవారం ఐదుగురు విద్యార్థులకు రైట్ టు ఎడ్యుకేషన్ కింద ఉచిత విద్య అందించాలని విఎంఆర్ పాఠశాల యాజమాన్యాన్ని కోరగా, స్పందించిన స్కూల్ యాజమాన్యం ఐదుగురు విద్యార్థులను ఉచితంగా చేర్చుకొని విద్య అందించేందుకు అంగీకరించింది. విద్యార్థుల తల్లిదండ్రులు జేఏసీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న దమ్మాయిగూడ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు రాష్ట్ర 2బిహెచ్కె జెఏసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జన నేత జన్మదిన వేడుకలు

**వనస్థలి పురం నీలగిరి వార్త:**

బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎస్ కే డి నగర్ లోని ఆయన నివాసంలో వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డివిజన్లోని నాయకులు కార్యకర్తలు అభిమానులు విచ్చేసి ఆయనకు శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో డివిజన్ లోని కాలనీ వాసులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# ఆర్టీసీని తక్షణమే ప్రభుత్వంలో విలీనం చేయాలి ఎమ్మెల్సీతీన్మార్ మల్లన్న

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

బహుజన వర్కర్స్ యూనియన్ చైర్మన్ శ్రీ సిహెచ్ సంపత్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష రెండవ రోజు కొనసాగుతున్న సందర్భంగా వారికి సంఘీభావంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంపత్ ముదిరాజ్, కుమార్, వీరిద్దరూ రెండు రోజులు ఆమరణ నిరాహార దీక్ష భాగంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఆర్టీసీలు ని విలీనం ముందుగా చేయాలని ఆ తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని అన్నారు.సందర్శించడం జరిగింది జి కుమార్ బహుజన వర్కర్స్ యూనియన్ జాయింట్ సెక్రెటరీ ఆమరణ దీక్షలో కూర్చోవడం జరుగుతున్నది ఈ యొక్క నిరాహార దీక్ష కార్యక్రమానికి ముఖ్య కారణం ఆర్టీసీని ప్రభుత్వంలో విలనం చేసే ఆపాయింట్ డేట్ ని వెంటనే ప్రకటించి తర్వాత యూనియన్ ఎలక్షన్లు జరపాలని ప్రధాన డిమాండ్ ను పెట్టి జరుగుతున్న ఈ ఉద్యమానికి సంఘీభావం తెలపడానికి వివిధ డిపోల నుండి వివిధ యూనియన్ నాయకులు మరియు సంఘాల నాయకులు వచ్చి సంఘీభావం తెలుపుతున్న వారందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవనీయులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పార్టీ సభ్యులు, ఆర్టీసీ నాయకులు మద్దతు తెలపడానికి ముందుకు వస్తున్న సందర్భంగా ఈ యొక్క ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తూ బహుజన వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేంతవరకు విశ్రమించకుండా ఆమరణ నిరాహార దీక్ష కొనసాగించుకుంటూ అంతిమ లక్ష్యం చేరేంతవరకు పోరాటం చేయడానికి యూనియన్ నాయకులందరూ మద్దతు ప్రకటిస్తూ సంఘీభావం తెలుపుతున్నారు ఈ యొక్క కార్యక్రమంలో బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సాజిద్ మహమ్మద్ జనరల్ సెక్రెటరీ శ్రీ సుద్దాల సురేష్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ గౌడ రవి కిరణ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపూరి శ్రీనివాస్ , ట్రెజరర్ శ్రీ మందాడి దుర్గేష్ గౌడ్ ,ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ బట్టు రాజయ్య నాయక్ ,రిటైర్డ్ కార్మికులు మరియు బిసి సంఘ నాయకులు అధిక సంఖ్యలో సంఘీభావం తెలపడం జరిగినది




# ఐ.పంగిడి ప్రభుత్వ పాఠశాలలో , ప్రథమ చికిత్సపై ప్రత్యేక అవగాహన సదస్సు: వైద్యుల హామీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య పరిజ్ఞానాన్ని, అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడే మెళకువలను తెలియజేయాలని జనసేన సీనియర్ నాయకులు తూ. గో జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం స్టీరింగ్ కమిటీ సభ్యులు డి ఎన్ ఎల్ ప్రసాద్ అన్నారు తాను కొద్దిరోజుల పి జి ఆర్ ఎస్ లో దీనిపై వినతిపత్రం అందజేశానని దీనిపై వైద్యులు స్పందించి తనకు వివరణ ఇచ్చారని ప్రసాద్ తెలిపారు . కొవ్వూరు మండలం, ఐ.పంగిడి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సీపీఆర్ మరియు ప్రాథమిక చికిత్సపై అవగాహన కల్పించాలని కోరుతూ జనసేన పార్టీ సీనియర్ నాయకులు డి.ఎన్.ఎల్. ప్రసాద్ స్థానిక ప్రభుత్వ వైద్యులను శుక్రవారం కలిసి పిజిఆర్ఎస్ లో ఇచ్చిన సమస్యపై వైద్యులు వివరణ ఇచ్చారు ఈ అభ్యర్థనపై వైద్యులు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, విద్యార్థులకు సీపీఆర్ విధానంతో పాటు, అత్యవసర సమయాల్లో అనుసరించాల్సిన ప్రాథమిక చికిత్సా పద్ధతులపై శిక్షణ ఇస్తామని హామీ ఇచ్చారు. అని ప్రసాద్ తెలిపారు ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, పాఠశాల స్థాయి నుంచే ఇలాంటి శిక్షణ ఇవ్వడం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు, గుండెపోటు వంటి అత్యవసర సమయాల్లో విద్యార్థులు 'ఫస్ట్ రెస్పాండర్స్'గా (మొదటి స్పందనదారులు) వ్యవహరించి, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడే అవకాశం ఉంటుందని వారు వివరించారు. విద్యార్థులకు ఇటువంటి జీవన నైపుణ్యాలను నేర్పించడం ద్వారా సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని, వైద్య బృందం పేర్కొంది.



# బీజేపీ 'ఇంటింటి ప్రజా సంపర్క్ ఓటరు నమోదు, పై ప్రజలకు అవగాహన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం మద్దూరు గ్రామంలో బీజేపీ ఇంటింటి ప్రజా సంపర్కం – ఓటరు నమోదు, సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేశారు కొవ్వూరు మండలం మద్దూరు గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షురాలు దేగల సునీత ఆధ్వర్యంలో 'ఇంటింటి ప్రజా సంపర్క్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి, ప్రజలతో మమేకమయ్యారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, సవరణలు మరియు కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించారు. బూత్ లెవల్ ఆఫీసర్ ( బి ఎల్ ఓ ) లిస్టులు, ఓటరు నమోదుకు అవసరమైన ఫార్మ్స్ నింపే విధానంపై ప్రజలకు మరియు బూత్ లెవల్ ఏజెంట్లకు ( బి ఎల్ ఎ ) పూర్తిస్థాయిలో వివరించారు. గ్రామస్థులకు అవసరమైన ఫార్మ్స్‌ను పంపిణీ చేసి, ప్రక్రియను సులభతరం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, బీజేపీ చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్ర పథకాలు సామాన్య ప్రజలకు ఎలా చేరువవుతున్నాయో వివరించడంతో పాటు, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వేములూరు బూత్ లెవల్ ఏజెంట్ బాదరాల ఉమా మహేశ్వరరావు, మద్దూరు గ్రామ బూత్ లెవల్ ఏజెంట్లు దేగల రాంబాబు, నాగేశ్వరరావు, కడియం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# క్రైస్తవ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి ప్రభుత్వంని కృతజ్ఞతలు తెలిపిన బిషప్ కౌన్సిల్

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : తూర్పుగోదావరి జిల్లా బిషప్ కౌన్సిల్ ప్రతినిధులు శుక్రవారం కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావును కలిశారు. బిషప్ డాక్టర్ కె. జోసెఫ్ అధ్యక్షతన కౌన్సిల్ ప్రతినిధులు క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కారం కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిషప్ జోసెఫ్ మాట్లాడుతూ కొవ్వూరు పట్టణంలోని క్రైస్తవ సోదర సోదరీమణుల కోసం ప్రభుత్వం ద్వారా ఒక క్రిస్టియన్ కళ్యాణ మండపాన్ని నిర్మించాలని కొవ్వూరు మరియు పరిసర ప్రాంతాల్లోని విశ్వాసులు బాప్తిసాలు పొందేందుకు వీలుగా గోదావరి నది తీరాన రేవును ఏర్పాటు చేయాలని కోరారు. కూటమి , ప్రభుత్వం 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దైవజనులందరికీ గౌరవ వేతనాలు అందించారని ఈ సహకారానికి గానూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావులకు బిషప్ కౌన్సిల్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్చ్ బిషప్ డాక్టర్ కె. జోసెఫ్, జిల్లా సెక్రెటరీ డేవిడ్ రాజు, జిల్లా అడ్వైజర్స్ బిషప్ ఎస్. తిమోతి బాబు బిషప్ జాన్ విక్టర్ పాల్గొన్నారు.



# తాళ్లపూడి మండల బీజేపీ ఓబీసీ కమిటీ ప్రకటన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండల బీజేపీ అధ్యక్షులు ఇందుగుల రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన మండల స్థాయి సమావేశంలో, పార్టీ మండల ఓబీసీ కమిటీని అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఓబీసీ మోర్చా తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ మరియు కాలెపు సత్య సాయిరాం ముఖ్య అతిథులుగా హాజరై నూతన కమిటీని వెల్లడించారు. ఈ సందర్భంగా మండల ఓబీసీ అధ్యక్షుడిగా కిలాని వెంకట రమణను నియమించారు. ఉపాధ్యక్షులుగా ముత్తోజు మురళి సత్య కిరణ్ కుమార్, అయినింటి చిన్న వెంకటరావు, మల్లెమొగ్గల సత్యనారాయణ; ప్రధాన కార్యదర్శులుగా బాణాల సాయి నరసింహమూర్తి, గెద్దాడ నాగ పోశియ్య; కార్యదర్శులుగా పెంటపాటి ప్రభాకర్ రావు, విస్సాకోడేటి వీరబ్రహ్మం ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పార్టీ నాయకులు అభినందనలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి మరియు ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోకవరపు జితేంద్ర రవి ఉపాధ్యక్షులు ఎలుగుబంటి బాలకృష్ణ తిరుమల శెట్టి కృష్ణ యువ మోర్చా అధ్యక్షుడు ప్రగడ సత్యనారాయణ




# మంత్రాలయంలో భక్తిశ్రద్ధలతో మొహరం వేడుకలు..

## తుంగభద్ర నది లో పీర్ల దేవుళ్లను నిమజ్జనం..

**మంత్రాలయం,జూన్ 26 నీలగిరి వార్త**

మంత్రాలయం మండలం కేంద్రమైన మంత్రాలయం లో శుక్రవారం రోజున మొహరం వేడుకలు కులమతాలకు అతీతంగా ఖాజా హుస్సేన్ తాత, ముల్లా సాబ్ పింగాణి ఖాజా అధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా మొహరం నెల ప్రారంభమైన రోజు నుండి అసర్ ఖానా లో కొలువైన హసన్ హుశేన్, ఇమాం ఖాశీం పీర్ల దేవుళ్లను గ్రామ ప్రజలు కులమతాలకు అతీతంగా పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పదవ రోజు మొహరం వేడుకలు హసన్ హుశేన్, ఇమాం ఖాశీం పీర్ల దేవుళ్లను భాజభజంత్రీల మద్య సంత మార్కెట్ మీదుగా తుంగభద్ర నది లో పీర్లను నిమజ్జనం చేశారు. అక్కడ ప్రత్యేక ఫాతేహాలు (పూజలు) చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్ స్వామి, టౌన్ అధ్యక్షులు వరదరాజులు, ఎంపిటిసి మేకల వెంకటేష్,వట్టేప్ప నర్సింహులు, నరసింహ, రఘు, సున్నం రాఘు, సిద్ధు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై మల్లికార్జున అధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ మురళిధర్ రెడ్డి, కానిస్టేబుల్ యల్లప్ప బందోబస్తు నిర్వహించారు.




# బాలాజీ చేనేత సహకార సంఘం పాలకవర్గానికి ఘన సన్మానం..

**జమ్మికుంట,నీలగిరి వార్తా జూన్ 26...**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి లో గల బాలాజీ చేనేత సహకార సంఘం పాలకవర్గ ఎన్నికలు శుక్రవారం రోజున ఎన్నికల అధికారి శ్రీమతి అరుణ జ్యోతి, ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షుడిగా కొలిపాక సంపత్, ఉపాధ్యక్షుడిగా ఆడెపు రాజయ్య, కోశాధికారిగా వల్లంపట్ల బాబు, పాలకవర్గ సభ్యులుగా ముడతనపెల్లి రమేష్,శ్రీరాం రాజు, మహారాజు స్వరూప , శారద, ఓల్లాల రజిత, ముడుతనపల్లి రాజమణి,లు ఎన్నిక కాగా వీరిని కోర్కల్ చేనేత సంఘం అధ్యక్షులు సత్యనారాయణ జమ్మికుంట చేనేత సంఘం అధ్యక్షులు రమేష్, కొత్తపల్లి మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్, చేనేత సంఘ మాజీ అధ్యక్షుడు కొంపల్లి రాజయ్య, సంఘ నాయకులు ఆడపు రాజనర్సు,తదితరులు శాలువలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.డిఎస్పీ

**సూర్యాపేట జిల్లా, నీలగిరి వార్తా**




విద్యార్థి జీవితంలో ముఖ్యంగా ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తద్వారా తమ ఆరోగ్యాన్ని, జీవితాన్ని కాపాడుకోవాలని కోదాడ డీ ఎస్ పీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజ్ లో మత్తు పదార్థాలు వాటి వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీ ఎస్ పీ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ కీలక దశ అని, ఈ సమయంలో విద్యార్థులు ఎలాంటి చెడు అలవాట్లకు లోను కాకుండా చదువుపై దృష్టి పెట్టి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మత్తు పదార్థాల వినియోగంతో విద్యార్థి జీవితమే నాశనం అవుతుందన్నారు. ఇటీవలి, దాన్ని అరికట్టేందుకు పోలీసు శాఖ కు సహకరించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీ ఐ శివశంకర్ నాయక్, ఎస్ ఐ లు సుధీర్ కుమార్, అంజిరెడ్డి, మల్లేష్, కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, అకడమిక్ డీన్ నటరాజ్, పీ ఆర్ వో మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అంగ వైకల్య విద్యార్థినికి స్కూటీ పంపిణి

## వికలాంగుల శ్రేయస్సుకు ప్రభుత్వం కృషి

## పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్.

**పెగడపల్లి (ధర్మపురి) :నీలగిరి వార్త:జూన్ 26 :**

గత నాలుగు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ నంచర్ల గ్రామ సందర్శనకు వచ్చిన సందర్భంగా నంచర్ల గ్రామానికి చెందిన వికలాంగురాలు బుర్ర హారిక మంత్రి కలిసి నేను పేద కుటుంబానికి చెందిన వికలాంగురాలును నేను వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో పిజి చదువుతున్నానని, నాకు చదువుల నిమిత్తం వెళ్లడానికి రావడానికి ఇబ్బందిగా ఉన్నదని, నాకు స్కూటీ ఇప్పించండని కోరగా మంత్రి వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా హారిక కు స్కూటీ ఇవ్వాలని ఆదేశించారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు అధికారులు నంచర్ల లోని ఆమె ఇంటికి స్కూటీ (త్రీ వీలర్ ) స్కూటర్ను పంపించగా, అట్టి స్కూటీని శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హారిక మాట్లాడుతూ...నాకు స్కూటీ కావాలని మంత్రి గారిని కోరిన వెంటనే అధికారులకు ఆదేశించి స్కూటీ ఇప్పించినందుకు మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ... వికలాంగుల శ్రేయస్సు కోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నంచర్ల గ్రామ ఉప సర్పంచ్ ఎడ్ల శ్యాం సుందర్ రెడ్డి, వార్డు సభ్యులు మేక రాయమల్లు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పోడేటి గంగాధర్, లింగాల తిరుపతి, వడ్లూరి నరేష్, బుర్ర సంపత్ కుమార్, హారిక తండ్రి సత్యం పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్‌తో స్వచ్ఛమైన ఓటరు జాబితా తయారీ లక్ష్యం: యాదగిరి సునీల్‌రావు

**కరీంనగర్ జూన్ 26నీలగిరి వార్తా**

కరీంనగర్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు మాట్లాడుతూ, ఓటరు జాబితాను ప్రక్షాళన చేసి అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వలస వెళ్లినవారు, మరణించిన వ్యక్తులు, బోగస్ ఓట్లు వంటి అవకతవకలను తొలగించి పకడ్బందీ ఓటరు జాబితా రూపొందించేందుకు ప్రభుత్వం ఇంటింటి సర్వే నిర్వహిస్తోందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించిన ఆయన, ఈ ప్రక్రియను రాజకీయ పార్టీలు కాకుండా అధికార యంత్రాంగమే నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది ఉండదని, చట్టబద్ధమైన ఓట్లు మాత్రమే జాబితాలో కొనసాగుతాయని చెప్పారు. ప్రజలు అధికారులు అందించే ఎన్యూమరేషన్ ఫారాలను సక్రమంగా నింపి తిరిగి అందజేయాలని, ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియకు సహకరించి స్వచ్ఛమైన ఓటరు జాబితా తయారీలో భాగస్వాములు కావాలని సునీల్‌రావు పిలుపునిచ్చారు.




# చలో హైదరాబాద్ విజయవంతం చేయండి.

**కమాన్ పూర్నీలగిరి వార్తా జూన్ 26.**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, సింగరేణి, ఎన్‌టిపిసి, టిజిఆర్‌టిసి, ఎన్‌పిడిసిఎల్, జెన్‌కో, అల్ట్రాటెక్ తదితర పబ్లిక్ సెక్టార్ సంస్థల్లో పనిచేస్తున్న పద్మశాలి ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం (టీపీయూస్) ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఉద్యోగుల సదస్సు ఎల్.బి.నగర్‌లోని స్వకులశాలి సమాజ భవన్‌లో ఘనంగా జరిగింది. టీపీయూస్ రాష్ట్ర కమిటీ సూచనలు, మార్గదర్శకత్వంలో రాష్ట్రంలోని 18 జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించినచర్చించి, హక్కుల సాధన, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన చేశారు. ఈ సదస్సుకు పెద్దపల్లి జిల్లా నుండి ప్రతినిధులుగా టీపీయూస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డా. దుబాసి విష్ణుమూర్తి, జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, ఉపాధ్యక్షులు తాటికొండ శంకర్, ప్రచార కార్యదర్శి పెండెం సత్యనారాయణ, జూనియర్ లెక్చరర్ డా. వల్లాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అన్ని రంగాల్లో పనిచేస్తున్న పద్మశాలి ఉద్యోగులను ఏకతాటిపైకి తీసుకువచ్చి, వారి సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు టీపీయూస్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యోగుల ఐక్యతే మన బలమని, రాబోయే రోజుల్లో మరింత ఉధృతంగా కార్యక్రమాలు చేపడతామని వారు ప్రకటించారు.



## నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్ ను.

### శాలువా పూల బొకేతో సన్మానించిన.

### వరంగల్ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం సభ్యులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మంగళశారం వరంగల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ ఉదయం 11:00 గంటలగు జిల్లా గ్రంథాలయ సంస్థ వరంగల్ లో కారార్యాలయంలో చైర్మన్ గా మీసాల ప్రకాష్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, స్థానిక మంత్రి కొండా సురేఖ, తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర వ్యవహారాలు ఇంచార్జ్ మీనాక్షి నట్రాజన్ కి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి రాజ్యసభ సభ్యులు వేము నరేందర్ రెడ్డి కి మాజీ ఎమ్మెల్సీ కొండ మురళి, జిల్లాకు చెందిన పార్లమెంటం సభ్యులు, శాసన సభ్యులు ప్రజాప్రతినిదుల సహాయ సహకారాలతో ఈ పదవి చేపట్టడం జరిగిందనీ అన్నారు. నాకు సహకారాన్ని అందించిన వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. వరంగల్ కూరగాయల వర్తక సంఘం సభ్యులు నూతనంగా గ్రంధాలయ చైర్మన్ పదవి చేపట్టిన మీసాల ప్రకాష్ ను కలిసి సాలువ కప్పి పూల బొకేతో శుభాకాంక్షలు తెలియజేశారు. వర్తక సంఘం సభ్యులు వర్తక సంఘం అధ్యక్షులు జారతి శ్రీనివాస్ , జారతి రమేష్, మల్లూరి బాబురావు, కాసర్ల రాజు, పరుష గోపి, జారతి వెంకటేశ్వర్లు ,నాగరాజు,హరి, పిన్న మల్లేశం, షేర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ డ్రగ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా అన్నపురెడ్డిపల్లి పోలీసుల ప్రత్యేక తనిఖీలు

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 26, నిలగిరి వార్త న్యూస్**

జాతీయ డ్రగ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలో ప్రత్యేక డ్రగ్స్ నిరోధక తనిఖీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డాగ్ స్క్వాడ్ బృందం పాల్గొని, మండలంలోని ప్రధాన షాపులు, సెంటర్లు, రద్దీ ప్రాంతాలు మరియు కూడళ్ల వద్ద గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల కోసం విస్తృతంగా తనిఖీలు చేపట్టింది.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ,మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలందరూ సహకరించాలని,గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయం, వినియోగం లేదా అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు,మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు పేర్కొన్నారు. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.....





## అబ్బుగూడెంలో కాటమయ్యలింగాల ప్రతిష్ట

### గౌడ్ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు

### జల బిందెలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 26, నిలగిరి వార్త న్యూస్:**

అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో గౌడ్ సంఘ ఆధ్వర్యంలో కాటమయ్య లింగాల ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా ప్రారంభమైంది,ఉదయం త్వరణలు కట్టి మేళ తాళాలతో మహిళలంతా జల బిందెలు తీసుకోని ఆలయానికి చేరుకున్నారు, అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో లింగాలకి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ట చేశారు,ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళాలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# మామునూరు మండల సాధన ఉద్యమానికి సంఘీభావం తెలిపిన.

### బీజేపీ నాయకులు కర్నె రవీందర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మామునూరు గ్రామాన్ని రెవెన్యూ మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్ర విజయ్ కుమార్ చేపట్టిన రిలే నిరాహార దీక్షకు శుక్రవారం రంగశాయిపేట కాలనీల అధ్యక్షుడు, బీజేపీ జిల్లా నాయకులు కర్నె రవీందర్ సంఘీభావం తెలిపారు.దీక్షా శిబిరాన్ని సందర్శించిన కర్నె రవీందర్ మాట్లాడుతూ, జాతీయ రహదారిపై ఉన్న మామునూరు గ్రామానికి చారిత్రక, భౌగోళిక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. సుమారు 35 పెద్ద గ్రామాలు, 10 చిన్న గ్రామాలకు కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతంలో లక్షకు పైగా జనాభా నివసిస్తున్న నేపథ్యంలో మామునూరును ప్రత్యేక రెవెన్యూ మండలంగా ఏర్పాటు చేయడం అత్యవసరమని అన్నారు.మామునూరు మండలంగా ఏర్పడితే విద్యార్థులు, రైతులు, కార్మికులు, మహిళలు, ప్రజలందరికీ ప్రభుత్వ సేవలు మరింత చేరువ అవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల చిరకాల ఆకాంక్షను ప్రభుత్వం వెంటనే నెరవేర్చి మామునూరును మండలంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా దీక్షకు పూర్తి మద్దతు ప్రకటించిన కర్నె రవీందర్, ఉద్యమానికి ప్రజాస్వామ్య పద్ధతిలో అన్ని



వర్గాల ప్రజలు, ప్రజాసంఘాలు, ప్రగతిశీల శక్తులు సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించే కార్యక్రమంలో పాల్గొని ఉద్యమానికి తన సంఘీభావాన్ని తెలియజేశారు.

# ఓ-సిటీలో కుడా రెసిడెన్షియల్ ప్లాట్ల వేలం.

### 39 ప్లాట్లు విక్రయం.

### గజానికి గరిష్ఠంగా రూ.75 వేల ధర నమోదు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్‌లోని ఓ-సిటీ టౌన్‌షిప్‌లో కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రెసిడెన్షియల్ ప్లాట్ల బహిరంగ వేలం జరిగింది.ఈ వేలంలో హనుమకొండ జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయి, పాల్గొని వేలం ప్రక్రియను పర్యవేక్షించారు. మొత్తం 45 రెసిడెన్షియల్ ప్లాట్లను వేలానికి ఉంచగా, వాటిలో 39 ప్లాట్లు విక్రయమయ్యాయి. వేలంలో గజానికి గరిష్ఠంగా రూ.75,000 ధర నమోదు అయింది. ప్లాట్లకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస (అప్‌సెట్) ధర గజానికి రూ.48,000గా ఉండగా, అన్ని ప్లాట్లు ఆ ధర కంటే అధిక ధరకే విక్రయమయ్యాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, కుడా అభివృద్ధి చేస్తున్న లేఅవుట్లకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. నాణ్యమైన మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసిన ప్లాట్లకు మంచి డిమాండ్ ఉండటం నగర




అభివృద్ధికి సానుకూల సంకేతమని పేర్కొన్నారు.వేలం ప్రక్రియను కుడా అధికారులు సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీం రావు లు పారదర్శకంగా నిర్వహించగా, పెద్ద సంఖ్యలో కొనుగోలుదారులు పాల్గొన్నారు.

# వరంగల్ సాక్షిగా శ్రామిక లోకం గుండె ఘోష

### - వృద్ధ కార్మికుల ప్రాణాలతో అధికారుల చెలగాటం!

వరంగల్:అజాం జాహి మిల్లు 318 మంది వృద్ధ కార్మికుల పట్ల కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మరియు జిల్లా యంత్రాంగం అనుసరిస్తున్న మొండివైఖరి నేడు వరంగల్ నగరంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. తాము వద్దని నెత్తీ నోరూ మొత్తుకుంటున్నా, సుప్రీంకోర్టు తీర్పులను బేఖాతరు చేస్తూ దౌర్జన్యంగా మిల్లు భూముల్లోనే వేలంపాట నిర్వహించాలని చూడటం అధికారుల అహంకారానికి పరాకాష్ఠ.లి"నేను మీకు న్యాయం చేస్తాను" అని నాడు మాట ఇచ్చి... కొండా దంపతులు నేడు చేసిందేమిటి?ఎన్నికల ప్రచార సభలో కార్మికుల కష్టాలను చూసి చలించిపోయి, "మీకు అజాం జాహి మిల్లు భూముల్లోనే ప్లాట్లు ఇస్తాం, సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తాం" అని నాడు ముఖ్యమంత్రి గారు బహిరంగంగా హామీ ఇచ్చి, నేడు అధికారంలోకి వచ్చాక వృద్ధ కార్మికులను రోడ్డున పడేయడం నమ్మకద్రోహం కాదా? న్యాయం చేస్తానని చెప్పిన పాలకులు నేడు అధికారుల అక్రమ లేఅవుట్లను, వేలంపాటలను ఎందుకు అడ్డుకోవడం లేదు?తమ చట్టబద్ధమైన హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కార్మికులను, నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గం. అధికారుల దౌర్జన్యం, పాలకుల నిర్లక్ష్యం భరించలేక... వేలాది కోట్ల విలువైన కలెక్టరేట్ భవనానికి భూములిచ్చిన వృద్ధ కార్మికులు నేడు నిలువ నీడ లేక, మనస్తాపానికి గురై లివాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యకు సిద్ధపడటంలి వరంగల్ చరిత్రలోనే ఒక నల్లటి రోజు.కార్మికులకు ఏ చిన్న ప్రమాదం జరిగినా, ఏ ఒక్కరి ప్రాణానికి నష్టం వాటిల్లినా దానికి ముమ్మాటికీ ఈ జిల్లా యంత్రాంగం, ఖఖణాా అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది.లిమా డిమాండ్లు: 1. జూన్ 26 (నేడు) దౌర్జన్యంగా నిర్వహిస్తున్న అజాం జాహి మిల్లు భూముల వేలంపాటను లితక్షణమే నిలిపివేయాలిలి. 2. ముఖ్యమంత్రి గారు మరియు స్థానిక మంత్రులు నాడు ఇచ్చిన హామీ ప్రకారం... మిల్లుకు మిగిలి ఉన్న లి20 ఎకరాల



సొంత భూమిలోనే 318 మంది కార్మికులకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తూ తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలి. 3. కార్మికులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి.కార్మికుల ప్రాణాలు పోయినా సరే భూములు అమ్ముకుంటామనే అధికారుల వైఖరిని శ్రామిక లోకం క్షమించదు.అరెస్ట్ అయిన వారి పేర్లు గద్దల సంజీవ, సింగిరెడ్డి యశోద, కొమ్ములు సందీప్ (అధ్యక్షులు), బాస్కుల హరి నారాయణ, ఎస్కే సూర్య భాను, గంగుల దయాకర్ (×ఖీఖ నాయకులు), బటుల దాసు, అనుమసు మురళి, సింగరపు కోమల, కలకోట్ల యాదగిరి, పప్పు శ్రవణ్, రాయిని వెంకటేశ్వర్లు, పూజారి ఉప్పలయ్యా, పులిచెరి రాజు, అనుమండ్ల రమ్య, రామంచ వసంత, పప్పు సాంబలక్ష్మి –మోడీ సైడ్ వాలంటరీ రిటైర్డ్ 2002 కార్మికుల అసోసియేషన్

# సమిష్టి కృషితోనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యం

### అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యాంటీ డ్రగ్స్ 3కే రన్ నిర్వహణ

### 3కే రన్‌కు జెండా ఊపి ప్రారంభించిన జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్

**జగిత్యాల : నీలగిరి వార్త జూన్ 26 :**

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా పోలీస్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం యాంటీ డ్రగ్స్ 3కే రన్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్, జిల్లా అధికారులు, వైద్యులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివేకానంద స్టేడియం (ఓల్డ్ బస్ స్టాండ్) నుంచి ప్రారంభమైన 3కే రన్‌ను జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. టవర్ సర్కిల్, న్యూ బస్టాండ్ మీదుగా ఐఎంఏ హాల్ వరకు కొనసాగిన ఈ రన్‌లో వందలాది మంది యువత ఉత్సాహంగా పాల్గొని మాదకద్రవ్యాల నిర్మూలనపై తమ వంతు పాత్ర నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ... మాదకద్రవ్యాలు వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తును కూడా దెబ్బతీసే అత్యంత ప్రమాదకరమైన వ్యసనమని అన్నారు. ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి విద్య, క్రీడలు, ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో డ్రగ్స్ విక్రయం, రవాణా, వినియోగంపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటోందని, ప్రజలు కూడా అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు అందించి పోలీసులకు సహకరించాలని కోరారు. జగిత్యాల ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్ మాట్లాడుతూ... మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. యువత చెడు వ్యస



నాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టాలని, తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ శాఖలు సమిష్టిగా పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ "డ్రగ్స్‌కు నో చెప్పుదాం -- ఆరోగ్యవంతమైన, సురక్షితమైన సమాజాన్ని నిర్మిద్దాం" అనే నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం 3కే రన్‌లో విజేతలుగా నిలిచిన యువతకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సామిండ్ల వాణి – శ్రీనివాస్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డా. గుడూరి హేమంత్, కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డా. కోటగిరి సుధీర్ కుమార్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైద్యులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సర్ సర్వేలో రాజ్యాంగం కల్పించిన ఓటర్ల హక్కులకు భంగం కలిగించొద్దు.

**మ్యాపింగ్ కానీ ఓటర్లకు మరో అవకాశం ఇవ్వాలి.**

**నర్సంపేట గ్రీన్ ల్యాండ్ స్థలాలను భూ కబ్జాదారుల నుంచి కాపాడాలి.**

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.**

**జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన ఎంసిపిఐ(యు) జిల్లా ప్రతినిధి బృందం.**

జిల్లాలో మ్యాపింగ్ కానీ ఓటర్లకు మరో అవకాశం కలిపించి రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ డిమాండ్ చేశారు. అలాగే ఆక్రమణకు గురవుతున్న నర్సంపేట గ్రీన్ ల్యాండ్స్ భూములను రక్షించి అభివృద్ధి పరచాలని కోరారు. శుక్రవారం ఎంసీపీఐ(యు) వరంగల్ జిల్లా ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ సత్య శారద ని కలిసి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటర్ల సవరణలో భాగంగా మ్యాపింగ్ కానీ సుమారు 20 శాతం ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా మరోసారి అవకాశం కలిపించి ఓటు హక్కును కాపాడుకునే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ క్రమంలో ఎంసిపిఐ(యు) ప్రతినిధులను బూతు లెవెల్ ఏజెంట్లుగా నియమించుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కుంటి సాకులతో అర్హులైన ఓటర్లను తొలగించకుండా సర్వే పారదర్శకంగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. నర్సంపేట గ్రీన్ ల్యాండ్స్ కాపాడండి. జిల్లాలోని నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో సుమారు 40 ప్రదేశాలలో ఉన్న గ్రీన్ ల్యాండ్ అంగ అర్థ అధికార బలం కలిగిన వ్యక్తులు ఆక్రమించి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టిన స్థానిక మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని దాంతో గ్రీన్ ల్యాండ్స్ అన్యాక్రాంతం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని కాకతీయ కళాశాల పక్కనే ఉన్న 30 గుంటల గ్రీన్ ల్యాండ్ కొంతమంది సామాజిక బలం కలిగిన వ్యక్తులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకునే నాధుడే కరువయ్యాడని అలాగే వివిధ ప్రభుత్వం అసైన్డ్ భూముల్లో




అక్రమ నిర్మాణాలు జరుగుతున్న మీడియా గగ్గోలు పెడుతున్న కనీస చర్యలు లేవన్నారు. కానీ పేదలు తలదాచుకోవడానికి ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుంటే మాత్రం కేసులు పెట్టి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే నర్సంపేట గ్రీన్ ల్యాండ్స్ కు హద్దులు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రకృతి వనాలు ఆట స్థలాలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించాలని డిమాండ్ చేశారు లేకపోతే గ్రీన్ ల్యాండ్స్ ఇతర ప్రభుత్వ స్థలాల రక్షణకు పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న మంద రవి జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి మాలోతు సాగర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుంచు జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# జీడబ్ల్యూఎంసీ మున్సిపల్ కమిషనర్‌గా టి. వెంకన్న నియామకం.



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన బదిలీ ఉత్తర్వుల మేరకు ప్రస్తుతం హెచ్ఎండీఏ (నవీణూ)లో కోర్ అర్బన్ రీజియన్ మెట్రో రైల్ విభాగం జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న టి. వెంకన్న ను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేస్తూ నియమించింది. ఈ మేరకు ఇప్పటి వరకు జీడబ్ల్యూఎంసీ మున్సిపల్ కమిషనర్ పదవికి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయి, ఐఏఎస్ గారిని ఆ బాధ్యతల నుంచి రిలీవ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నూతన కమిషనర్ టి. వెంకన్న త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.

## మట్టేవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యూత్ పర్ సొసైటీ వరంగల్ మరియు మట్టేవాడ పోలీస్ సంయుక్త ఆధ్వర్యంల ఎంజీఎం హాస్పిటల్ సర్కిల్లో మత్తు పదార్థాల వ్యతిరేక ర్యాలీ, మానవహారం దాని అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి మట్టేవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ వాలంటీలను ఉద్దేశించి మాట్లాడుతూ కొంతమంది యువత మాదకద్రవ్యాలకు బానిసలు అవుతున్నారని దీనివల్ల తమ ఆరోగ్యాన్ని కుటుంబ సభ్యుల మనోవేదన మరియు తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఈ విషయంపై యువతకు అవగాహన కలిగించడం అత్యవసరమని దీనికి పోలీస్ డిపార్ట్మెంట్ వారు మాదకద్రవ్య అక్రమ రవాణా అరికట్టడంలో చేస్తున్న కృషికి/ ప్రయత్నానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, సమాజం, ఎన్జీవోస్ ప్రతి పౌరుడు సహకరించాలని అన్నారు. అలాగే యూత్ ఫర్ సొసైటీ ఫౌండర్ కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు నో(చీశీ) చెప్పాలని. ఆరోగ్యకరమైన జీవితానికి ఎస్(వం) చెప్పాలని దీనిపై యూత్ ఫర్ సొసైటీ వాలంటీర్స్ నిరంతరం విద్యార్థులను చైతన్యం పరుస్తారని అన్నారు .ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మట్టేవాడ లా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ పోలీసులు ఎన్ఎస్ఎస్ యూత్ ఫర్ సొసైటీ వాలంటీర్లు దేవిశ్రీప్రసాద్, సాత్విక్, విష్ణు, రుత్విక్, సాయ జయంత్ ప్రసాద్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

## వరంగల్ గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శుక్రవారం హంటర్ రోడ్డు లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడిన రాజనాల శ్రీహరి డ్రగ్స్ నియంత్రణ ప్రభుత్వం బాధ్యతే కాదు తల్లితండ్రులు వైద్యులు పోలీసులు మేధావులు స్వచ్ఛంద సంస్థలు సినీ ప్రముఖులు ఉపాధ్యాయులు అందరి బాధ్యత డ్రగ్స్ అరికట్టాలంటే నార్కోటి కంట్రోల్ రూమ్ లను సద్వినియోగం చేసుకోవాలి గత ప్రభుత్వాల కన్నాచేసుకోవాలి గత ప్రభుత్వాల కన్నా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నార్కటి కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు డ్రగ్స్కు నీఅమ్మేవారిని పై కఠిన చర్యలు తీసుకుంటూ వారికి కౌన్సిలింగ్ ద్వారా మంచి మార్గంలో నడిచే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుంది జిల్లాలలో కమిషనర్ ఎస్పీ కలెక్టర్ వాళ్లు చెరువుతో మాదకద్రవ్యాలను అరికట్టడం అర్షనీయం ముఖ్యంగా సప్లై చేస్తే ఏరియాలో కాలేజీలు సినిమా హాలు కేసులు క్లబ్బులు హాస్టల్స్ దగ్గర నిఘా ఏర్పాటు చేయాలి ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి రవాణా కాకుండా బార్డర్లలో సరైన జాగ్రత్తలు తీసుకొని ఎవరైతే గంజాయి రవాణా చేస్తారో వారిని పట్టుకొని వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను డ్రగ్స్ అంతరించాలంటే మాదకద్రవ్యాలు అరికట్టాలంటే ప్రతి ఒక్కరు వారి భుజాల మీద వేసుకొని దానిపై పోరాడితేనే తప్ప అది అరికట్టలేమని రాజనాల శ్రీహరి అన్నారు వెంటనే ప్రభుత్వం ప్రజలు అధికారులు అందరూ చొరవతో డ్రగ్స్ ను గంజాయిని మాదకద్రవ్యాలను అరికట్టాల్సిందిగా రాజనాల శ్రీహరి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పోలేపాక ప్రసాద్ తులసి శశి మాగంటి శివగంద్రకోట రామచందర్ లో పాల్గొన్నారు.



# డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్‌ను సందర్శించిన సెంట్రల్ జోన్ డీసీపీ ధారా కవిత





**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని, సెంట్రల్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీమతి ధారా కవిత , శుక్రవారం ఎంజీఎం ఆసుపత్రిలోని డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా డీసీపీ ఆసుపత్రి వైద్య బృందంలోని డాక్టర్ మధుమితతో మాట్లాడి, కేంద్రంలో అందిస్తున్న వైద్య చికిత్స, కౌన్సెలింగ్, పునరావాస సేవలను పరిశీలించారు. అనంతరం గంజాయి వ్యసనం నుంచి విముక్తి కోసం చికిత్స పొందుతున్న వారితో ఆత్మీయంగా మాట్లాడి, మాదక ద్రవ్యాలకు శాశ్వతంగా దూరంగా ఉండాలని, కుటుంబ సభ్యుల సహకారం, వైద్యుల మార్గదర్శకత్వం దృఢ సంకల్పంతో వ్యసనాన్ని పూర్తిగా జయించి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని సూచించారు. చికిత్స పొందుతున్న వారి మానసిక ఉల్లాసం, శారీరక చైతన్యం సానుకూల దృక్పథాన్ని పెంపొందించే ఉద్దేశంతో వారికి ఇండోర్ గేమ్స్‌కు సంబంధించిన క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. డీ-అడిక్షన్ సెంటర్‌లో సేవలందిస్తున్న వైద్యులు, కౌన్సెలర్లు సిబ్బంది చేస్తున్న సేవలను డీసీపీ అభినందించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో పోలీసు శాఖతో పాటు వైద్య ఆరోగ్య శాఖ, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు సమాజంలోని ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మట్వాడ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ, పోలీసు సిబ్బంది డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్ అధికారులు పాల్గొన్నారు.

# ఖిలా వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ పై వస్తున్న అవాస్తవ వార్తలను ఖండిస్తూ.

## లోక్ సత్తా స్వచ్ఛంద సంస్థ ఖండన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



ఖిలా వరంగల్ తహసీల్దార్ మహమ్మద్ ఇక్బాల్ గారు పేదలు, రైతులు, సామాన్య ప్రజలందరికీ సులభంగా అందుబాటులో ఉండి, న్యాయం చేస్తూ నిస్వార్థ సేవ చేస్తున్న అధికారి. అయితే ఇటీవల కొన్ని మీడియా వార్తల్లో అతనిపై వ్యక్తమవుతున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలు తప్పుదోవ పట్టించేవని లోక్ సత్తా స్వచ్ఛంద సంస్థ జిల్లా కార్యదర్శి ఇనుముల రమేష్ తెలిపారు. భూదందాలు చేసి భూములను కబ్జా చేయడానికి ప్రయత్నించే భూ కబ్జాదారులు, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ అక్రమ కార్యకలాపాలకు అడ్డంగా నిలుస్తున్న తహసీల్దార్ ఇక్బాల్ గారిని బదిలీ చేయించాలనే ఉద్దేశ్యంతో అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఇలాంటి ఆరోపణలు పూర్తిగా స్వార్థ ప్రయోజనాల కోసం చేస్తున్న కుట్ర అని మేము భావిస్తున్నాం. ప్రజా సేవకుడిగా తన విధులను నిర్వర్తిస్తున్న ఉన్నతాధికారిని అనవసరంగా అప్రతిష్టపాలు చేయడం సమాజానికి మంచిది కాదు. ఇక్బాల్ ఎప్పటిలాగే న్యాయ నిర్వహణలో, పేదల సమస్యల పరిష్కారంలో నిబద్ధతతో కొనసాగాలని లోక్ సత్తా స్వచ్ఛంద సంస్థ ఆకాంక్షిస్తుంది. లోక్ సత్తా స్వచ్ఛంద సంస్థ వరంగల్ జిల్లా యూనిట్ తరపున మేము ఖిలా వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ కి మా పూర్తి మద్దతు తెలియజేస్తున్నాం. అన్యాయమైన ఆరోపణలను ఖండిస్తూ, అధికారులు నిజాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

# 16వ డివిజన్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన.

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బల్దియా పరిధి 16 వ డివిజన్ లోని కీర్తి నగర్ లో రూ. 80 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న పార్క్ అభివృద్ధి పనులతో పాటు ధర్మారం లోని గరీబ్ నగర్ లో రూ. 11 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న మంచి నీటి పైపు లైన్ నిర్మాణ పనులకు, మొగిలి చర్ల ప్రాంతం లో రూ. 80 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న సి సి రోడ్లు,డ్రైన్ ల నిర్మాణ పనులకు ,రెడ్డి పాలెం లో రూ. 10 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న సి సి రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్/బల్దియా ప్రత్యేకాధికారి చాహత్ బాజ్ పాయ్ తో కలిసి శంకుస్థాపన చేసిన పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి. ఈ కార్యక్రమం లో మాజీ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాజీ కార్పొరేటర్ మనీషా శివ కుమార్ ఈ ఈ సంతోష్ బాబు హెచ్ ఓ లక్ష్మారెడ్డి డి ఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ లలితా శ్రీ విష్ణు పారాయణములు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శుక్రవారం ఉదయం 10 గంటలకు అంగట్లో ఉన్న విటి సభ్యురాలు లంకా నిర్మల గృహములో లలిత శ్రీ విష్ణు సహస్రనామ పారాయణములు ద్వాదశైక సందర్భంగా మహిళలు సభ్యులు పాల్గొని పారాయణం ఘనంగా నిర్వహించారు, అనంతరం అధ్యక్షులు ఎంవీ. కృష్ణా రావు మాట్లాడుతు ఇటీవల దాస్యం. రంగనాథస్వామికి కి జ్యూడిషల్ పరిధి స్పెషల్ సెకండ్ క్లాస్ న్యాయమూర్తి గా సెలెక్ట్ కావడం వారికీ దుషాలువ తో సన్మానం చేయడం జరిగింది, ఈ సందర్భంగా అందరూ వారికీ కృతజ్ఞతలు తెలిపారు, చివరగా తీర్థ ప్రసాద వితరణతో కార్యక్రమం సుసంపన్నమైనది, పారాయణము ఏర్పాటు చేసిన లంకా నిర్మలా కి ధన్యవాదములు చెప్పారు.



# గౌడ్ సమాజ అభ్యున్నతికి "గోపా" వేదికగా సేవలు

డాక్టర్ బండి సాయన్న గౌడ్

- కామారెడ్డి జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
- సభ్యులచేత ప్రమాణం చేయించిన ముఖ్య అతిథి డాక్టర్ బండి సాయన్న గౌడ్
- కామారెడ్డి జిల్లాలో 5 వేల సభ్యత్వమే లక్ష్యమని ప్రకటించిన నూతన కమిటీ
- మేధావుల వేదికగా గోపా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ("గోపా") ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా సర్వసభ్య సమావేశం శుక్రవారం (26 జూన్ 2026) ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సభకు రంగా వెంకటేశ్వర్లు గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ మాట్లాడుతూ, గౌడ్ సమాజ అభ్యున్నతికి అధికారులు, ఉద్యోగులు, ప్రొఫెషనల్స్ అందరూ ఒకే వేదికపైకి వచ్చి సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలో విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి, సామాజిక చైతన్యం, రాజకీయ భాగస్వామ్యం పెంపొందించడంలో "గోపా" కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. జిల్లా కమిటీ ఏర్పాటు ద్వారా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు గౌడ్ యువత, విద్యార్థులు, ఉద్యోగులన సంఘటితం చేసి సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి గోపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యల్మకంటి మీరయ్య గౌడ్, ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, కామారెడ్డి ఆర్‌టిఓ ప్రదీప్ గౌడ్, గట్టుపల్లి నరేష్ గౌడ్, ఉప్పునూతల రమేష్ గౌడ్, నిజామాబాద్ గోపాజిల్లా అధ్యక్షులు మెడ్డుల వెంకటేశ్వర్లు గౌడ్ తదితరులు అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు



మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో 5 వేల సభ్యత్వాలను నమోదు చేయడం తమ లక్ష్యమని ప్రకటించారు. సభ్యులందరి సమక్షంలో ఈ క్రింది నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు: జిల్లా అధ్యక్షులు: రంగా వెంకటేశ్వర్ గౌడ్ ప్రధాన సలహాదారు: ఉప్పునూతల రమేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి: లింగాల రాజబాబు గౌడ్ కోశాధికారి: నడిల్లా యాదగౌడ్ ఉపాధ్యక్షులు: అంకన్నగారి నాగరాజ్ గౌడ్, అనుగూనూరి కృష్ణ గౌడ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ: బాబా గౌడ్ జాయింట్ సెక్రటరీలు: డాక్టర్ పల్సా హరీష్ గౌడ్, సుదీప్ కృష్ణ గౌడ్, తిమ్మక్‌పల్లి శివ గౌడ్ సెక్రటరీలు: చింతకింది స్వామి గౌడ్, పాతింటి నరేందర్ గౌడ్, బట్టుపల్లి రేణుక గౌడ్, అరుణ గౌడ్ సలహాదారులు: బొర్ర రాజు గౌడ్, కొడిపాక నరేందర్ గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్ కార్యనిర్వాహక సభ్యులు: మర్రిపల్లి స్వామి గౌడ్, దేవోళ్ల ఎల్లా గౌడ్ ఈ సందర్భంగా సభల పాల్గొన్న అతిథులు, నాయకులు నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ, గౌడ్ సమాజ సేవలో మరింత చురుకుగా పనిచేసి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.

# ముంబైలో యాంటీ కరప్షన్ కమిటీ వేడుకలు

## తెలంగాణ అబ్జర్వర్ రాజలింగం కు ప్రశంసలు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

యాంటీ కరప్షన్ కమిటీ (భ్రష్టాచార్ నిర్మూలన్) 28వ జాతీయ వార్షికోత్సవ మహాసభలు ముంబైలో ఘనంగా జరిగాయి. ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర అబ్జర్వర్ దన్నారపు రాజలింగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తెలంగాణలో అవినీతి నిర్మూలనకు, కమిటీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని జాతీయ నాయకత్వం కొనియాడింది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రతిభ కనబరిచిన ఎనిమిది మందికి నేషనల్ ఉపాధ్యక్ష పదవులు ఇవ్వగా, మల్లిక ని జాతీయ మహిళా అధ్యక్షురాలిగా నియమించారు. కార్యక్రమంలో తెలంగాణ అధ్యక్షులు రవీందర్, వైస్ ప్రెసిడెంట్ చీల సూర్య ప్రకాష్, కిరణ్ కుమార్, నిజామాబాద్ బృందం మరియు ఎసిసి ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేశారు.




# యుని సిటీ రెసిడెన్షియల్ ప్లాట్ల వేలం జూలై 5కు వాయిదా.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఉనికిచర్లలో కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ (ఆదివారం) నిర్వహించాల్సి ఉన్న యూని సిటీ రెసిడెన్షియల్ ప్లాట్ల బహిరంగ వేలంను జూలై 5వ తేదీ (ఆదివారం)కి వాయిదా వేసినట్లు కుడా వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయి, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్లాట్ల కొనుగోలుపై ఆసక్తి ఉన్న వారు ఈ మార్పును గమనించి, జూలై 5న నిర్వహించనున్న యూని సిటీ రెసిడెన్షియల్ ప్లాట్ల బహిరంగ వేలంలో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు.

# జగిత్యాల జిల్లాలో ఇందిరమ్మ గృహ విప్లవం

10,860 ఇళ్ల మంజూరు పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రభుత్వం

9,020 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం

గ్రామాల్లో జోరుగా సాగుతున్న పనులు

99 రోజుల ప్రణాళికలో 2,512 గృహ ప్రవేశాలు లక్ష్య సాధన దిశగా జిల్లా పరుగులు

కోరుట్లలో అత్యధిక గృహ ప్రవేశాలు

జగిత్యాల జిల్లాలో అత్యధిక ఇళ్ల మంజూరు

ధర్మపురి నుంచి చొప్పదండి వరకు నిర్మాణాల్లో స్పష్టమైన పురోగతి

పేదల జీవితాల్లో స్థిరత్వం

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు

**జగిత్యాల :నీలగిరి వార్త జూన్ 26 :**









జగిత్యాల జిల్లాలోని పేదలకు గౌరవప్రదమైన నివాసం కల్పించి, వారు ఆత్మ గౌరవముతో జీవించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం జగిత్యాల జిల్లాలో గృహ విప్లవానికి నాంది పలుకుతోంది. గుడిసెలు, అద్దె ఇళ్లు, శిథిలావస్థలో ఉన్న నివాసాల్లో జీవనం సాగిస్తున్న పేద కుటుంబాలకు శాశ్వత గృహ భద్రత కల్పించాలనే సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమం జిల్లాలో ఆశాజనక ఫలితాలను అందిస్తోంది. వేలాది కుటుంబాల సొంతింటి కలను నిజం చేస్తూ, ఇందిరమ్మ ఇండ్లు పేదల జీవితాల్లో కొత్త ఆశలను నింపుతున్నాయి .10,860 ఇళ్ల మంజూరు భారీ స్థాయిలో అమలు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మొత్తం 10,860 ఇళ్లకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జిల్లాలో గృహ అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనంగా నిలుస్తోంది. మంజూరైన ఇళ్లలో ఇప్పటికే 9,020 ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. మరో 1,840 ఇళ్లను త్వరలోనే గ్రౌండింగ్ చేసి నిర్మాణాలు ప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోంది. నిర్మాణాల్లో వేగం 7,885 ఇళ్లు వివిధ దశల్లో పురోగతి జిల్లాలో ప్రస్తుతం 7,885 ఇళ్ల వివిధ నిర్మాణ దశల్లో కొనసాగు తున్నాయి. వీటిలో 1,311 ఇళ్లు బేస్‌మెంట్ దశలో ఉండగా, 820 ఇళ్లలో గోడల నిర్మాణం పూర్తయింది. 4,186 ఇళ్లలో ఆర్‌సీసీ స్లాబ్ పనులు పూర్తయ్యాయి. మరో 1,568 ఇళ్లు నిర్మాణపరంగా పూర్తయ్యాయి. ప్రతి గ్రామంలో నిర్మాణాలు వేగంగా కొనసాగుతుండగా, అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు. లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తూ పనులను వేగవంతం చేస్తున్నారు.99 రోజుల ప్రణాళికలో విశేష పురోగతి ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక కింద మే 2026 చివరి నాటికి 3,136 గృహ ప్రవేశాలు నిర్వహించాలని లక్ష్యంగా నిర్ణయించింది. ఈ లక్ష్య సాధనలో భాగంగా జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఇప్పటికే 2,512 గృహ ప్రవేశాలు విజయవంతంగా నిర్వహించడం ద్వారా వేలాది పేద కుటుంబాలు సొంతింటి కలను సాకారం చేసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనలో జగిత్యాల జిల్లా గణనీయమైన పురోగతిని నమోదు చేస్తోంది. ధర్మపురిలో జోరుగా సాగుతు న్న నిర్మాణాలుధర్మపురి నియోజ కవర్గం లో మొత్తం 2,756 ఇళ్లకు మంజూరు లభించింది. వీటిలో 2,464 ఇళ్ల నిర్మా ణాలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం 354 ఇళ్లు బేస్‌మెంట్ దశలో ఉండగా, 214 ఇళ్లు రూఫ్ లెవెల్ దశలో ఉన్నాయి. 1,214 ఇళ్లలో ఆర్‌సీసీ స్లాబ్ పనులు పూర్తయ్యాయి. 442 ఇళ్లు నిర్మాణపరంగా పూర్తయ్యాయి. మొత్తం 2,224 ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో కొనసాగు తున్నాయి. ఇప్పటికే 748 కుటుంబాలు గృహ ప్రవేశాలు నిర్వహించాయి. నియోజకవర్గంలో మరిన్ని కుటుంబాలు త్వరలోనే సొంతింటి కలను సాకారం చేసుకునే దిశగా ముందుకు సాగుతున్నాయి.అత్యధిక మంజూరులతో జగిత్యాల నియోజకవర్గం జిల్లాలోనే అత్యధికంగా జగిత్యాల నియోజకవర్గంలో 3,494 ఇళ్లకు మంజూరు లభించింది. వీటిలో 2,705 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం 480 ఇళ్లు బేస్‌మెంట్ దశలో, 332 ఇళ్లు రూఫ్ లెవెల్ దశలో ఉన్నాయి. 1,238 ఇళ్లలో ఆర్‌సీసీ స్లాబ్ పూర్తికాగా, 289 ఇళ్లు నిర్మాణపరంగా పూర్తయ్యాయి. మొత్తం 2,339 ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో కొనసాగుతున్నాయి. ఇప్పటికే 489 కుటుంబాలు గృహ ప్రవేశాలు నిర్వహించాయి. జిల్లా కేంద్రం కావడంతో అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిర్మాణాలను వేగవంతం చేస్తున్నారు .గృహ ప్రవేశాల్లో కోరుట్ల అగ్రస్థానం కోరుట్ల నియోజకవర్గంలో 3,204 ఇళ్లకు మంజూరు లభించింది. వీటిలో 2,538 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం 361 ఇళ్లు బేస్‌మెంట్ దశలో, 209 ఇళ్లు రూఫ్ లెవెల్ దశలో ఉన్నాయి. 1,097 ఇళ్లలో ఆర్‌సీసీ స్లాబ్ పనులు పూర్తయ్యా యి. 481 ఇళ్లు నిర్మాణపరంగా పూర్తయ్యాయి. మొత్తం 2,148 ఇళ్లు నిర్మాణ పురోగతిలో ఉన్నాయి. ఇప్పటికే 755 గృహ ప్రవేశాలు నిర్వహించడం ద్వారా జిల్లాలోనే గృహ ప్రవేశాల సంఖ్యలో కోరుట్ల అగ్రస్థానంలో నిలిచింది. వేములవాడలో ఆశాజనక ఫలితాలు వేములవాడ నియోజక వర్గంలో 709 ఇళ్లకు మంజూరు లభించ గా, 638 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం 72 ఇళ్లు బేస్‌మెంట్ దశలో, 40 ఇళ్ల రూఫ్ లెవెల్ దశలో ఉన్నాయి. 300 ఇళ్లలో ఆర్‌సీసీ స్లాబ్ పనులు పూర్తయ్యాయి. 165 ఇళ్లు నిర్మాణపరంగా పూర్తయ్యాయి. మొత్తం 577 ఇళ్లు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. ఇప్పటికే 239 కుటుంబాలు గృహ ప్రవేశాలు నిర్వహించాయి. చొప్పదండిలోనూ మెరుగైన పురోగతి చొప్పదండి నియోజకవర్గంలో 697 ఇళ్లకు మంజూరు లభించింది. వీటిలో 675 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం 62 ఇళ్లు బేస్‌మెంట్ దశలో, 36 ఇళ్లు రూఫ్ లెవెల్ దశలో ఉన్నాయి. 321 ఇళ్లలో ఆర్‌సీసీ స్లాబ్ పూర్తయింది. 169 ఇళ్లు నిర్మాణపరంగా పూర్తయ్యాయి. మొత్తం 588 ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో కొనసాగుతున్నాయి. ఇప్పటికే 281 కుటుంబాలు గృహ ప్రవేశాలు నిర్వహించాయి. పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేవలం గృహ నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాదు. ఇది పేద కుటుంబాల ఆత్మగౌరవాన్ని పెంపొందించే సామాజిక సంక్షేమ కార్యక్రమంగా మారింది. సొంత ఇల్లు లేని కుటుంబాలకు శాశ్వత నివాస భద్రతను కల్పించడం ద్వారా వారి జీవితాల్లో స్థిరత్వాన్ని తీసుకువస్తోంది. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు భరోసా కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి కొత్త దిశను చూపిస్తోంది. ఉపాధికి ఊతం.. ఆర్థిక వ్యవస్థకు బలం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణ రంగానికి ఊతం లభిస్తోంది. స్థానికంగా కూలీలకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. సిమెంట్, ఇనుము, ఇటుకలు, ఇతర నిర్మాణ సామగ్రి వినియోగం పెరగడంతో స్థానిక వ్యాపార కార్యకలాపాలు కూడా చురుగ్గా మారుతున్నాయి. పథకం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతోంది. అధికారుల ప్రత్యేక పర్యవేక్షణతో వేగవంతమైన నిర్మాణాలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. లబ్ధిదారులకు సాంకేతిక సహాయం అందించడంతో పాటు నిర్మాణ సామగ్రి అందుబాటు, నిధుల విడుదల, నిర్మాణ నాణ్యత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రతి ఇంటి నిర్మాణం నాణ్యతతో పూర్తి కావాలనే లక్ష్యంతో యంత్రాంగం పనిచేస్తోంది. గృహ విప్లవానికి జగిత్యాల చిరునామా జిల్లాలో ఇప్పటికే 2,512 గృహ ప్రవేశాలు నిర్వహించగా, 7,885 ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో కొనసాగుతున్నాయి. 10,860 ఇళ్ల మంజూరు, 9,020 ఇళ్ల గ్రౌండింగ్, వేలాది కుటుంబాలకు కల్పిస్తున్న గృహ భద్రత జగిత్యాల జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం విజయవంతమైన అమలుకు నిదర్శనం గా నిలుస్తున్నాయి. పేద ప్రజల జీవితాల్లో సుస్థిరమైన మార్పుకు మార్గం సుగమం చేస్తూ, సొంతింటి కలను సాకారం చేస్తూ, జగిత్యాల జిల్లా రాష్ట్రంలో గృహ విప్లవానికి జగిత్యాల జిల్లా ఆదర్శంగా నిలుస్తోంది.

# కొత్తపల్లిలో ఇంటింటి ఓటరు సర్వే ప్రారంభం

## ఎస్ఐఆర్ ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి శ్రీకారం

**తాండూంనీలగిరి వార్త**

ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ ఆకుల వెంకటేశం ప్రారంభించారు. గ్రామంలోని బూత్ నంబర్లు 136, 137 పరిధిలో బీఎల్‌ఓలు ప్రమీల, రజిత, బీఎల్ఏ దేగ స్వామి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తూ సర్వే నిర్వహించారు. ఓటర్ల వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపుల కోసం సమాచారం నమోదు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆకుల వెంకటేశం మాట్లాడుతూ, గ్రామ ప్రజలందరూ బీఎల్‌ఓలు, బీఎల్ఏలకు పూర్తిస్థాయిలో సహకరించి సరైన వివరాలు అందించాలని కోరారు. ఈ ప్రత్యేక సర్వే ద్వారా ఓటరు జాబితాలో కొత్త పేర్ల నమోదు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు వంటి అంశాలను సక్రమంగా నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటరు వివరాలు సరిచూసుకుని అవసరమైన మార్పులు చేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# మేయర్ మహంకాళి స్వామి 39 డివిజన్ కూరగాయల మార్కెట్లో ఆకస్మిక తనిఖీ

**నీలగిరి వార్త గోదావరిఖని :**

స్థానిక శివాజీ నగర్ 39 డివిజన్ కూరగాయల మార్కెట్లో ఈరోజు నగర మేయర్ మహంకాళి స్వామి గారు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, కార్పొరేటర్ తిప్పారపు మానస శరత్ ఆధ్వర్యంలో మేయర్ కూరగాయల మార్కెట్ ని సందర్శించి చికెన్ , మటన్ , ఫిష్ షాపులను ఆకస్మిక తనిఖీ చేశారు షాప్ లో శుభ్రంగా ఉంచాలని గుడారాలు తీసివేసి శుభ్రంగా రేకులను వేసుకొని కొనుగోలుదారులకు సౌకర్యంగా షాపులను శుభ్రతగా ఉంచాలని చెప్పారు లేనిచో షాపులకు అధిక మొత్తంలో పన్ను విధిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాలువ లింగస్వామి, గట్ల రమేష్, సింహాచలం తో పాటు వ్యాపారస్తులు పాల్గొన్నారు



# తిమ్మాపూర్ గ్రామంలో కులవ్యక్షత.

## టి ఎ వై ఎస్ జిల్లా అధ్యక్షులు క్యాదాసి ప్రభాకర్

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో దళితులపై జరిగిన కుల వివక్షను తీవ్రంగా ఖండిస్తున్నాము తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో దళితులపై జరిగిన కుల వివక్ష అత్యంత బాధాకరం, రాజ్యాంగ విరుద్ధం మరియు మానవత్వాన్ని అవమానించే చర్య,గ్రామంలో అందరూ కలిసి జరుపుకో వాల్సిన బోనాల పండుగసందర్భంగా దళితులను ఎల్లమ్మ ఆలయం లోకిరానివ్వకుండా అడ్డుకోవడం భారత రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులను కాలరాయడమే.దేశానికి రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా నేటికీ కుల వివక్ష కొనసాగడం సిగ్గుచేటు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా దళితులను ఆలయ ప్రవేశానికి అడ్డుకోవడం, సామాజికంగా అవమానించడం ప్రజాస్వామ్య విలువలకు మచ్చ.ఈ ఘటనపై జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ జరపాలి. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై, అవసరమైతే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. బాధిత దళితకుటుంబాలకు రక్షణ కల్పించి, గ్రామంలో సామాజిక సామరస్యాన్ని పునరుద్ధరించే చర్యలు చేపట్టాలి.మతం, కులం పేరుతో ఎవరినైనా వివక్షకు గురిచేయడం చట్టరీత్యా, నైతికంగా తప్పు.ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా జిల్లా పరిపాలన ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో జీవించే వాతావరణాన్ని ప్రభుత్వం నిర్ధారించాలి.తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం తరఫున ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాము. బాధ్యులపై నిష్పాక్షిక విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని మరియు జిల్లా అధికారులను డిమాండ్ చేస్తున్నాము. న్యాయం జరిగే వరకు బాధితుల పక్షాన మా సంఘం అండగా నిలుస్తుంది. రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కులను కాపాడేందుకు మాపోరాటంకొనసాగుతుంది ఈ కార్యక్రమంలోరాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల లక్ష్మన్,రాష్ట్ర ప్లానింగ్ కమిటీ చైర్మన్ గజ్జల ఆనంద రావు,రాష్ట్ర కార్యదర్శి గోస్కి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మానాలా నారాయణ, నగర అధ్యక్షులు నక్క అన్వేష్ నాయకులు కృష్ణ,మురళి,తదితరులు పాల్గొన్నారు.



## కొడిచెర్ల గ్రామంలో "మన ఊరు - మన బాధ్యత - మన భద్రత" లో భాగంగా. సమగ్ర అవగాహన సదస్సు.

**కోటగిరి, జూన్ 26 , నీలగిరి వార్త ప్రతినిధి.**

పోతంగల్ మండలంలోని కొడిచెర్ల గ్రామంలో శుక్రవారం మన ఊరి మన బాధ్యత మన భద్రత భాగంగా స సమగ్ర అవగాహన సదస్సు శుక్రవారం. ఎస్సై శ్రీనివాస్ అవగాహన కల్పించారు గ్రామంలో ఉన్న ప్రజల అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. కోటగిరి పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్సై జి. శ్రీనివాస్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో... సమాజానికి ప్రధాన సవాళ్లుగా మారిన డ్రగ్స్ దుర్వినియోగం, పెరుగుతున్న సైబర్ మోసాలు మరియు రహదారి ప్రమాదాల గురించి గ్రామీణ ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక యువత, గ్రామ పెద్దలు, మహిళలతో కలిపి సుమారు 80 నుండి 100 మంది గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ జి. శ్రీనివాస్ గారు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ... మాదకద్రవ్యాల (డ్రగ్స్) వ్యసనానికి పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వల్ల కుటుంబాలు ఎలా నాశనమవుతాయో, కెరీర్ మరియు సామాజిక భద్రత ఎలా దెబ్బతింటుందో వివరించారు. అనంతరం రహదారి భద్రతా నియమాల గురించి మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా ప్రాణాలు రక్షించుకోవడానికి ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. చివరగా, డిజిటల్ మోసాల (సైబర్ క్రైమ్స్) గురించిన అవగాహన కల్పిస్తూ... నకిలీ లింకులను ఎలా గుర్తించాలో, వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను ఎలా సురక్షితంగా ఉంచుకోవాలో వివరించారు. సైబర్ ఆర్థిక నేరాలకు గురైతే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌కు ఫిర్యాదు చేయాలని గ్రామస్థులకు సూచించారు.



# తాగండి, చావండి,రిసార్ట్ యజమాన్యం.

## చీకట్లో వినోదాలు యువతి యువకులు

## పర్మిషన్ లేకుండా ఫామ్ హౌస్ లు.

## విందు వినోదాలకు అడ్డగా ఫామ్ హౌస్ లు..

**నీలగిరి వార్త కరీంనగర్**

కరీంనగర్ పట్టణంలో కామనపూర్ గ్రామంలో బుధవారం రోజున పార్టీ చేసుకున్న యువతీ యువకులు పెద్దపల్లి జిల్లా పాలితం గ్రామానికి చెందిన దూరిశెట్టి నిఖిల్ (21) పార్టీ అనంతరం నిఖిల్ ఫామ్ హౌస్ లో స్విమ్మింగ్ పూల్ లో మృతి చెందినాడు. రిసార్ట్ వ్యవహారం యువతి యువకులకు అద్దెలకు ఇచ్చుకుంటూ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా ఉంటున్న రిసార్ట్ లు,నిబంధనలను తుంగలో తొక్కుతూ రాత్రి పూట సాగుతున్న 'చీకటి వినోదాలు' మితి మీరుతున్నాయి. మందు, విందు లతో మత్తులో చిందులు.. కంచె దాటితె కామం, హద్దులు మీరిన జూదం.. యువతులకు ఏరేస్తున్న ఫాంహౌ స్లలు చీకటి కార్యకలాపాలకు కేరాఫ్ అడ్రస్ గా మారుతున్నాయి. హైదరాబాద్ కే పరిమితమైన ఫాంహౌస్లు సంస్కృతి క్రమేణా జిల్లా కేంద్రాలకు సోకింది. ఫలితంగా చట్టవిరుద్ధమైన పనులకు సుర క్షితమైన అడ్డాలుగా మారుతుండటం ఆందోళన కలిగిస్తోంది. అధికారుల నిఘా లోపం వల్లే ఈ అక్రమ ఫాంహౌస్ వ్యాపారం మూడు పువ్వులు... ఆరు కాయలుగావిరాజిల్లు తున్నాయి.విమర్శలు బలంగా విన్పిస్తున్నాయి.శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, యువతను పెడదోవ పట్టి స్తున్న అక్రమ ఫాంహౌస్లపై తక్షణమే ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉందన్న ప్రజలుఅభిప్రాయం వ్యక్త చేశారు. ప్రశాంతత, వినోదాలకు వేదికలుగా నిలవాల్సిన ఫాంహౌస్లు చట్టవ్యతిరేక కార్యకాలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయి. . రాత్రి అయిందంటే ఫాంహౌస్ వేదికలుగా మందు, విందు, వ్యభిచారం వంటి చీకటి కార్యకలాపాలు జోరుగా సాగుతున్నాయి. కొత్తపల్లి సీఐ బిల్లాకోటేశ్వర్ వివరాలు ఫామ్ హౌస్లలో అసాంఘిక కార్యక్రమాలు పై సీఐ మాట్లాడుతూ.. నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే చర్యలు తీసుకుంటామని కొత్తపల్లి సీఐ కోటేశ్వర్ తెలియజేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ యువతను పెడదోవ పట్టిస్తున్న ఇలాంటి అక్రమ ఫాంహౌస్లపై తక్షణమే ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఉంది. కేవలం జరిమానాలతో సరిపెట్టకుండా.. నిబంధనలు ఉల్లంఘించిన ఫాంహౌస్లను సీజ్ చేయడంతో పాటు, నిర్వాహకులపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలియజేశారు చనిపోయిన బాధ్యున్ని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ యంత్రాంగం తెలియజేస్తుంది




# ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ ప్రారంభం..!!

## అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చడమే లక్ష్యం.

**నీలగిరి వార్త :పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జూన్ 26 :**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.రామగుండం పట్టణంలోని 28, 29వ డివిజన్‌ల పరిధిలోని 24, 25, 27, 34 బూత్‌లలో ప్రభుత్వ బూత్ లెవల్ ఆఫీసర్ లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఓటు విలువను వివరిస్తూ అర్హులైన ఓటర్ల నుంచి ఆధార్ తదితర అవసరమైన పత్రాలను సేకరించి, సంబంధిత దరఖాస్తు ఫారాలను పూరింపజేశారు.ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావడంతో పాటు వివరాలు సక్రమంగా ఉండేలా ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాదు రమేష్ పటేల్, సాదుల శివ, బిఎల్ఓ లు కూకట్ల రమాదేవి, ఆరుముళ్ళ సునీత, పల్లికొండ రేవతి, మాచర్ల నీరజ పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొనాలి

## ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శుక్రవారం జుమ్మా నమాజ్ అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ ప్రజాస్వామ్య పరిరక్షణలో అత్యంత కీలకమైనదని అన్నారు.ప్రతి ఓటరు తన ఓటు హక్కును కాపాడుకోవాలంటే ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని, ఓటరు జాబితాలో తమ వివరాలను నమోదు చేసుకోవడం లేదా ధృవీకరించుకోవడం అత్యవసరమని పేర్కొన్నారు.ఓటరు జాబితా పూర్తిగా పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందేందుకు ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని, ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన విలువైన హక్కు అని అన్నారు.తమ పేర్లు ఓటరు జాబితాలో సక్రమంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ వెంటనే పరిశీలించాలని, ఏవైనా తప్పులు ఉంటే వాటిని సరిదిద్దించుకోవాలని, కొత్తగా అర్హత పొందిన వారు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.అవసరమైన పత్రాలను సమర్పించి నమోదు, సవరణ, ధృవీకరణ ప్రక్రియను ఆలస్యం చేయకుండా పూర్తి చేసుకోవాలని కోరారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించడం రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, సావజిక సంస్థలు, కార్యకర్తలందరి బాధ్యత అని షబ్బీర్ అలీ పేర్కొన్నారు.గ్రామాలు, వార్డులు, కాలనీల స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి, ఒక్క అర్హ ఓటరు కూడా నమోదు కాకుండా మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రతి ఓటరు తన ఓటు హక్కును పరిరక్షించుకోవాలి. ఎస్ఐఆర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలి అని మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రజలకు పిలుపునిచ్చారు.



# ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలి:

## షానగర్ సర్పంచ్ శైలజ:

**రామడుగునీలగిరి వార్త:**

రామడుగు మండలం షానగర్ గ్రామంలోని ప్రజలు ప్రతి ఒక్కరు విధిగా ఒక మొక్కను నాటి వాటిని పెరిగేలా చూడాలని షానగర్ సర్పంచ్ గునుకొండ శైలజ అన్నారు. మండలంలోని షానగర్ గ్రామ పరిధిలో గల ఎల్లమ్మ చెరువు వద్ద ఉపాధి హామీ కూలీలు గ్రామస్తులు కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటిన ప్రతి ఒక్క మొక్కను ఏపుగా పెరిగేలా సంరక్షించాలన్నారు. నాటే మొక్క పరిసరాలకు అనువైనదిగా ఉపయోగకరమైనదిగా మొక్కలను నాటాలన్నారు.స్థానిక నర్సరీలో ఉండే మొక్కలను గ్రామ పరిసరాల్లో ప్రభుత్వ భూములలో నాటడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులందరూ ఈ మొక్కలు నాటే కార్యక్రమానికి సహకరించాలని సర్పంచ్ గునుకొండ శైలజ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గునుకొండ అశోక్ కుమార్ పంచాయతీ కార్యదర్శి పొన్నం మధుసూదన్ వార్డు సభ్యులు పర్లపెల్లి నరేష్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొత్త అనిల్ మాజీ ఎంపీటీసీ కొత్త పద్మ ఫీల్డ్ అసిస్టెంట్ కరుణ మహిళా సంఘం సభ్యులు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్‌కు 'నో' ఆరోగ్యకరమైన జీవితానికి 'యెస్'







## పిట్లంలో ఘనంగా 2కే రన్ -- యువతలో చైతన్య జ్యోతి

## డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణ లక్ష్యంతో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, పిట్లం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద "ఝుఎ చీశ్ శీ ఐతీబస్త్రం" నినాదంతో 2కే రన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యువత, విద్యార్థులు, మహిళలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మాదకద్రవ్యాల వ్యతిరేకంగా ఐక్య సందేశాన్ని సమాజానికి అందించారు.ఈ సందర్భంగా బాన్సువాడ రూరల్ సీఐ తిరుపయ్య మాట్లాడుతూ, డ్రగ్స్ యువత జీవితాలను, కుటుంబాల ఆనందాన్ని, సమాజ భవిష్యత్తును నాశనం చేసే మహమ్మారి అని పేర్కొన్నారు. క్షణిక ఆనందం కోసం జీవితాన్ని పణంగా పెట్టవద్దని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని యువతకు సూచించారు.పిట్లం ఎస్‌హెచ్ఓ బి. ఆంజనేయులు మాట్లాడుతూ, "మన పిల్లలను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడితే మన కుటుంబాన్ని, గ్రామాన్ని, చివరికి దేశ భవిష్యత్తును కాపాడినట్టే" అని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యువత, ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.పిట్లం ప్రధాన వీధుల గుండా సాగిన 2కే రన్‌లో పాల్గొన్న వారంతా డ్రగ్స్ వ్యతిరేక నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పిట్లం సర్పంచ్ చంద్రశేఖర్, తిమ్మానగర్ సర్పంచ్ ప్రవీణ్, పోతిరెడ్డిపల్లి సర్పంచ్ హేంసింగ్, ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు, మహిళలు, వ్యాపారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు యువత లక్ష్యాలకు అవరోధం: మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ జూన్ 26నీలగిరి వార్త:**

కరీంనగర్‌కు చెందిన ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మత్తు పదార్థాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన పోస్టర్‌ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆవిష్కరించారు. తీగలగుట్టపల్లిలోని మేయర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, యువత ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మంచి స్నేహితులను ఎంచుకుని ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా జీవిత లక్ష్యాలను చేరుకోవచ్చని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని సమాజాన్ని చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ రాపోలు గోపికృష్ణ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన శరీరం, ప్రశాంతమైన మనస్సు, ఉజ్వల భవిష్యత్తుకు మత్తు పదార్థాలు హానికరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సాదవేణి లావణ్య మునిందర్, నగునూరు సర్పంచ్ సాయిల్ల శ్రావణి మహేందర్, ఆసరా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.




# ఆలయ భూమి పూజలో పాల్గొన్న శీను బాబు.

**కమాన్ పూర్ ప్రజా క్రాంతి జూన్ 26. పాలకుర్తి మండలం**

భామ్లు నాయక్ తండాలో నిర్మిస్తున్న సంత్ సేవలాల్ మహారాజ్, మేరమ్మ తల్లి ఆలయ భూమి పూజలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొన్నారు. మంథని నియోజకవర్గం పాలకుర్తి మండలంలోని భామ్లు నాయక్ తండా గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సంత్ సేవలాల్ మహారాజ్ మరియు మేరమ్మ తల్లి ఆలయ భూమి పూజ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొన్నారు. ఆయనకు బంజారా సాంప్రదాయ ప్రకారంగా కులస్తులు ఆహ్వానం పలికారు. సాంప్రదాయ దుస్తులను ఆయనకు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తై గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక శాంతి, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఆలయాలు సమాజంలో ఐక్యతను, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. సుర సమ్మయ్య, సుర సునీత, జ్యోతి శంకర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



# చత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలు.

**కమాన్ పూర్‌నీలగిరి వార్త: జూన్ 26.**

రామగిరి మండలం లో సాహు మహారాజ్ 152 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంథని నియోజకవర్గ రామగిరి మండల కల్వచర్ల లో మండల ఉపాధ్యక్షులు ఇరుగురాల సదానందం అధ్యక్షతన జరిగిన లో బహుజన్ సమాజ్ పార్టీ ఛత్రపతి సాహు మహరాజ్ 152 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాహుమహరాజ్ చిత్ర పటానికిపూల మాల వేసి ఘణంగా నివాళ్లు అర్పించడం జరిగింది. జిల్లా కార్యదర్శి నక్క తిరుపతి జిల్లా కోశాధికారి పులిపాక బొంద్యాలు హాజరు కావడం జరిగినది మంథని నియోజకవర్గ ఇంచార్జి జనగామ రవికుమార్ మాట్లాడుతూ.. భారతదేశంలో సామాజికన్యాయం కులప్రాతినిద్యానికి బీజం వేసిన మహనియుడు ఛత్రపతి సాహు మహరాజ్ 1874జూన్ 26న మహారాష్ట్రలో జన్మించిన ఆయన 1894-1922మధ్య కాలంలో అనేక సంస్మరణలు చేపట్టి వెనుకబడిన వర్గాల దళితుల అభ్యున్నతి కోసం కృషిచేస్తు కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు తొలిసారిగా విద్యా ఉద్యోగాల్లో 50%రిజర్వేషన్ కల్పిస్తూ చారిత్రక ఉత్తర్వులు జారీ చేసిన గొప్ప మహనీయుడు ఆయన కులంతో సంబంధం లేకుండా అందరికీ విద్యా అందాలనే లక్ష్యంతోపనిసేసిన ఆయన మార్గదర్శకంగా నిలిచారు అంటరాని తనానికి చట్టాలు తీసుకువచ్చి సామాజిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతిభను గుర్తించి ఉన్నత విద్యకోసం ఆర్థిక సాయం అందించారు అంబేద్కర్ ను అణగారిన వర్గాల భవిషత్ వారసుడిగా ప్రకటించారు సాహూజి మహారాజ్ దూరదృష్టి ఫలితంగానే ఆయన ప్రపంచ మేధావిగా ఎదిగారు భారత రాజ్యాంగ నిర్మాత గా ఎదిగారు అన్నారు ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఏట సంపత్ బీఎస్పీ నాయకులు మర్రి బానేష్ బూడిద రాకేష్ రాము వేగోలపు కుమార్ కలిపాక చంద్రయ్య లక్ష్మణ్ పాల్గొన్నారు.



# కొడిమ్యాల లో ఘనంగా మొహర్రం వేడుకలు

**కొడిమ్యాల, నీలగిరి వార్త: జూన్ 26**

కొడిమ్యాల మండల కేంద్రంలో మొహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్దపులి వేషాలతో ఆటలాడుతూ పీరీ ల పండుగను జరుపుకున్నారు. పీర్లను ఊరిగింపుగా తీసుకుని వెళ్లి నిమజ్జనం చేశారు.

# రోళ్ల వాగు అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## రోళ్ల వాగును పరిశీలించిన సంక్షేమ శాఖ మంత్రి, జగిత్యాల ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

**జగిత్యాల :నీలగిరి వార్త:: జూన్ 26 :**

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని రోళ్ల వాగును సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రోళ్ల వాగు పరిసర ప్రాంతాలను సందర్శించిన మంత్రి, వాగు ప్రస్తుత పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో నీటి ప్రవాహం, వాగు సామర్థ్యం, ప్రజలకు ఎదురయ్యే సమస్యలపై సమగ్రంగా వివరాలు సేకరించారు. ఈ సంద ర్భంగా వాగు అభివృద్ధికి అవసరమైన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోళ్ల వాగు గట్టు బలహీనంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వర్షాల సమయంలో వరద నీరు గ్రామాల్లోకి ప్రవేశించకుండా అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా వాగులో ఉన్న మట్టి, చెత్త, పొదలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ రోళ్ల వాగు పరిసర ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన అన్ని



చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూవర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడినా వెంటనే స్పందించేలా కార్యాచరణ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రజల భద్రత, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ పరిశీలనలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి మెరుగైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం

## బీర్‌పూర్‌లో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి, జగిత్యాల ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి**
**నీలగిరి వార్త: జూన్ 26 :**

జగిత్యాల జిల్లాలోని బీర్‌పూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ప్రతి గ్రామీణ కుటుంబానికి మెరుగైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందుతున్న వైద్య సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ వైద్య సంస్థలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా అధికారులు సేవలందించాలని కోరారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందడం ద్వారా తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ముందుగానే నివారించవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను వారి గ్రామాలకే చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. బీర్‌పూర్‌లో నూతనంగా ప్రారంభమైన ఈ ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కేంద్రంలో అందుబాటులో ఉండే వైద్య సేవల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని వైద్య సేవలు



సమర్థవంతంగా అందేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన వైద్యులు, సిబ్బంది, మందులు, వైద్య పరికరాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ఆసుపత్రికి వచ్చినప్పుడు వారికి సత్వర సేవలు అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత చేరువ చేయడంలో ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. రోగులకు మెరుగైన సేవలు అందించే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంఅండ్‌హెచ్‌వో) డా. సుజాత, వైద్యులు, వైద్య సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కంప్యూటర్ ఆఫరేటర్లను కొనసాగించాలి

## మంత్రి అడ్లూరికి వినతి పత్రం అందజేసిన ఆఫరేటర్లు.

**జగిత్యాల జిల్లా ప్రతినిధి : నీలగిరి వార్త: జూన్ 26 :**

రెవెన్యూ శాఖలో గత 20 సంవత్సరాల నుండి పని చేస్తున్న 632 టైపిస్ట్, కంప్యూటర్ ఆఫరేటర్లను యాధావిధిగా విధుల్లో కొనసాగించాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి శుక్రవారం ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. టైపిస్ట్, కంప్యూటర్ ఆఫరేటర్లను డిస్కాంటినేషన్ చేయమని ప్రభుత్వం మెమో జారీ చేసిందని వారు మంత్రికి వివరించారు. మెమో రద్దు చేసి ఆఫరేటర్లను యాధావిధిగా విధుల్లో కొనసాగించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీరేవంత్ రెడ్డి కి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో మాట్లాడి టైపిస్ట్, కంప్యూటర్ ఆఫరేటర్ సేవలను వినియోగించుకునే విధంగా సహకరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందించిన వారిలో స్టేట్ యూనియన్ జనరల్ సెక్రటరీ యం. భూమేష్, జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, దేవాల గోపి, రాపర్తి రాజేందర్, నరేష్, మహేందర్ , అర్జున్, వినోద్, సల్మాన్, రాజేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# యువత డ్రగ్స్ జోలికి పోవద్దు

## - వెంకటాపురం సీఐ ముత్యం రమేష్

**నీలగిరి వార్త::ములుగు ప్రతినిధి :**

యువత డ్రగ్స్, మత్తు పదార్థాల జోలికి వెళ్ళొద్దని వెంకటాపురం సిఐ ముత్యం రమేష్ అన్నారు. శుక్రవారం వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలని, డ్రగ్స్ కి బానిస అవడం వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించి డ్రగ్స్ అమ్మినా,కొన్న,సేవించినా మరియు రవాణా చేసిన నేరంగానే పరిగణించ బడుతుందని వివరించారు. డ్రగ్స్ అందులో ముఖ్యంగా గంజాయి సంబంధించిన సమాచారం ఇస్తే రూపాయలు 5000/- నగదు బహుమతి ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు తిరుపతి రావు, తిరుపతి రెడ్డి, అలుబాక సర్పంచ్ ఆదిలక్ష్మి , బోదపురం సర్పంచ్ కోర్స నరసింహారావు మరియు యువత పాల్గొన్నారు.




# విద్యార్థులను అభినందించిన మంత్రి అడ్లూరి.

**జగిత్యాల జిల్లా ప్రతినిధి :నీలగిరి వార్త:జూన్ 26 :**



అంతర్జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చిన పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండల విద్యార్థులను రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభినందించారు. మే 29నుండి 31వరకు నేపాల్ దేశం కాట్మాండ్ లో జరిగిన ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్స్ షిప్ పోటీలల్లో పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన రూషగాని వినూత్న అండర్ 9-10 బాలికల స్పారింగ్ విభాగంలో ప్రథమ స్థానం నిలువగా అండర్ 14-15 బాలికల స్పారింగ్ విభాగంలో వి నిహారిక ప్రథమ స్థానంలో నిలవగా దాసరి ధనస్విని 9-10 విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. ఓదెల గ్రామానికి చెందిన లాగిశెట్టి శరణ్య 16-17 బాలికల స్పారింగ్ విభాగంలో తృతీయ స్థానంలో నిలిచి బ్రౌంజ్ మెడల్ సాధించగా అండర్ 17-18 బాలికల స్పారింగ్ విభాగంలో ఎంబడి చందన తృతీయ స్థానం స్థానం బ్రౌంజ్ సాధించారు. కరాటే మాస్టర్ కాలువల రమేష్ ఆధ్వర్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలువగా వీరిని మంత్రి లక్ష్మణ్ కుమార్ అభినందించారు.

# మహనీయుల త్యాగఫలమే మొహర్రం

**జమ్మికుంట, నీలగిరి వార్త: జూన్ 26..**

వీర మరణానికి ప్రతికగా నిలిచిన మొహర్రం పండుగ శుక్రవారం రోజున జరగనుంది. ముస్లింలతో పాటు ఇతర మతస్థులు ఆచరించడం సంప్రదాయంగా వస్తోంది. ఇస్లామియా సంవత్సరాదిలో మొదటి నెల విషాదంతో మొదలవుతుంది.. అదే మొహర్రం. మొహర్రం నెల 10వ తారీఖుని"యౌమె అషురా" అని అంటారు. మహ్మద్ ప్రవక్త మనుమడు హజ్రత్ హుస్సేన్ మృతికి సంతాప సూచకంగా మొదటి పదిరోజులను సంతాపదినాలుగా పాటిస్తారు.ఇస్లాం మతం చివరి ప్రవక్త అయిన హజ్రత్ మహ్మద్ ముస్తాఫా సల్లెల్లాహుఅలైవసల్లెం కుతూరు హజ్రత్ బిబి ఫాతిమా జెహరా (రజి), అల్లుడు హజ్రత్ అలీ (రజి) దైవ సందేశాలను తెలియజేస్తూ ప్రజల జీవన విధానంలో సమూల మార్పు తెచ్చే ప్రయత్నం చేశారు. వారి బిడ్డలు హజ్రత్ ఇమామ్ హసన్ (రజి) హజ్రత్ ఇమామ్ హుస్సేన్ (రజి) బాల్యం నుండి తాత మహ్మద్ ప్రవక్త వద్ద గడపడంతో విరిద్దరికి ఇస్లాం మత ఆచార వ్యవహారాలు తెలిసాయి. సూమారు పద్నాలుగు వందల సంవత్సరాల క్రితం "షామ్" రాజ్యాన్ని ప్రస్తుతం ఇరాక్ గా పిలువబడుతున్న దేశంలో ఆ నేల ఇంకా రుధిర వర్ణంలోనే ఉంది.అక్కడ మొలిచిన గడ్డి లాగితే రక్తపు బోట్లురాలుతుంటాయని ప్రతీతి. అదే కర్బాలా మైదానం షామ్ రాజ్యాన్ని పరిపాలించే యాజీద్ రాజు పరమ క్రూర నియంత.హిజ్రీ శకం 50 సంవత్సరాలు గడిచాక మహ్మద్ ప్రవక్త పెద్ద మనువడు హజ్రత్ ఇమామ్ హసన్ సామాన్య జీవితం గడుపుతున్న అతని భార్య బీబీ జాహేదాకు సంపదలిస్తానని ప్రలోభపెట్టి ఆమెచే విషప్రయేగం చేయించి హజ్రత్ ఇమామ్ హసన్ ను హతమార్చాడు. ఇస్లాం మత దురహంకారి అయిన యాజీద్ రాజు ఇస్లాం మతానికి వ్యతిరేకంగా అల్లాహ్ ఆదేశాలను పాటించకుండా అక్కడి ప్రజలకు వివిధరకాలుగా చిత్రహింసలకు గురి చెస్తూ ఉంటాడు.యాజీద్ పెట్టె బాదల నుండి తమకు విముక్తి కల్పించాలని ఇస్లాంను అల్లాహ్ ఆదేశాలను పరిరక్షించాలని మదీనాలో ఉంటున్న మహ్మద్ ప్రవక్త చిన్న మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ కు "కూఫి" రాజ్యానికి రావలసిందిగా అక్కడి ప్రజలు ఆహ్వానం పంపుతారు.అక్కడి ఆహ్వానం అందుకున్న హజ్రత్ ఇమామ్ హుస్సేన్ ముందు వారి బాబాయ్ కుమారుడైన హజ్రత్ ముస్లిం (రజి)ను అక్కడికి పంపి కర్బాలా ప్రజలకు అల్లాహ్ సందేశాలను తెలియజేయగా ఎంతో మంది కర్బాలాకు ప్రజలు విశ్వాసులుగా పరివర్తన చెందారు.ఇది నచ్చని యాజీద్ రాజు పగబట్టి ముస్లిం (రజి)ను వారి భార్య పిల్లల్ని సేవకులను హతమారుస్తారు.ఇస్లాం మత విశ్వాసులను మట్టు పెట్టాలన్న ధ్యేయంతో ఉన్న వారి సంఖ్య పెరిగింది. విశ్వాసులకు అవిశ్వాసులు పెట్టే బాధలను భరించక హజ్రత్ ఇమామ్ హుస్సేన్ కు మదీనా నుండి కర్బాలాకు రావల్సిందిగా అక్కడి ప్రజలు కొరుకుంటారు. అక్కడి ప్రజల బాధలను తీర్చుడానికి హజ్రత్ హుస్సేన్ కుటుంబసభ్యులు మరియు మిత్రులు 72 మందితో ఒక్క బృందంలా ఏర్పాడి మొహర్రం నెలలో కర్బాలా ప్రాంతానికి వస్తారు. వారు వేళ్ళే దారిలో దైవాజ్ఞను అనుసరించి "ఫిరాత్" తటాకం దగ్గర గూడారాలు వేసుకుని అవిశ్వాసులను ఎదుర్కొనెందుకు సిద్దపడ్డారు, హజ్రత్ హుస్సేన్ కర్బాలా వచ్చిన విషయం తెలిసిన రాజు యాజీద్ ఎక్కడ తన ప్రజలు అల్లాహ్ సందేశాలను ప్రవచనాలు విని విశ్వాసులుగా మారితన రాచరికానికి తుదిముట్టిస్తారని భయపడి ఆ 72 మంది పై యుద్ధం ప్రకటిస్తాడు. అక్కడి రాజు... "పశుపక్ష్యాదులకు నీరు అందివ్వమని విశ్వాసులకు మాత్రం త్రాగు నీరు ఇవ్వరాదని"హుకుం జారీ చేశాడు.దాహంతో అలమటిస్తూ వెళ్ళిన ఒక్కొక్కరిని అవిశ్వాస శత్రు సైనికులు హత మార్చారు. త్రాగునీటికై యుద్ధం కొనసాగింది.హజ్రత్ హుస్సేన్ ను హతమార్చాలనే పన్నాగం పన్నిన యాజీద్ వర్గీయులు యాజీద్ సైనికాధికారి ఇబ్నేసాద్ సుమారు లక్షమంది సైన్యంతో కర్బాలా మైదానంలో తొమ్మిది రోజులపాటు భీకర పోరాటంలో హజ్రత్ హుస్సేన్ బృందాన్ని చుట్టుమట్టి ఎటువంటి ఆయుధాలు లేని విరికి వివిధ రకాలుగా చిత్రహింసలు గురిచేస్తూ హజ్రత్ హసన్ కుమారుడు హజ్రత్ ఖాసింతో సహ ప్రతి విశ్వాసిని కిరాతకంగా బాణాలు,ఈటెలతో గురి చూసి హతమార్చారు. ధీరత్వంతో శత్రువులకు ఎదురొడ్డి నిలిచి పొరాడుతున్న హజ్రత్ ఇమామ్ హుస్సేన్ శత్రుబాణాలు జల్లెడ పట్టాయి.ఒంటిపై గాయాలతో నెత్తురొడుతూ గుర్రం పై నుంచి నేలపై పడి రక్తపు మడుగులోనే నమాజు చేయ సంకల్పించాడు.ఎంతటి విపత్కర పరిస్థితుల్లోను నమాజ్ (ప్రార్ధన ) చేయడం మరువని హజ్రత్ హుస్సేన్ యుద్ధం జరుగుతున్న సమయంలో నమాజ్ చేస్తుండగా శత్రుదాడికిలోనై కర్బాలా మైదనంలో శిరచ్చేదనం చేస్తారు.ఇది మొహర్రం పదోతేదిన జరగడంతో ఆ రోజును షహదత్ (శోకతప్తదినం)గా పాటించడం ఆనవాయితి. మహ్మద్ ప్రవక్త, మనవలుగా హజ్రత్ హసన్;హజ్రత్ హుస్సేన్ లోకానికే కాదు దైవానికి ప్రీతిపాత్రులైనారు. శత్రువుల విజయం తాత్కలికం,సత్యవాదుల త్యాగనిరతిని ఎందరినో జ్ఞానోన్ముఖులుగా నిలిపింది. ప్రజలు ఈ మొహర్రం మాసంలో ఉపవాసాలుంటూ అన్నదానాలు చేస్తు ఆనాటి వారి సహసాల్ని కీరిస్తూ అల్లాహ్ పట్ల విధేయతతో పరిపూర్ణ విశ్వాసంతో మహ్మద్ ప్రవక్త చూపిన రుజుమార్గాన్ని అనుసరిస్తున్నారు. ఇస్లాంను పరిరక్షించేందుకు అల్లాహ్ ప్రసన్నత కోసం మదీనా నుండి కర్బాలాకు వచ్చి యుద్ధంలో వీరమరణం పొందిన వీరి త్యాగలను స్మరించుకుంటు ప్రతి సంవత్సరం జరుపుకునే పండుగ మొహర్రం.దివ్య ఖురాన్ ప్రకారం దైవ ప్రేమ ముందు సకల ప్రేమలను ఎలాంటి అరమరికలు లేకుండా త్యాగం చేసిన వాడే నిజమైన ముస్లిం. మొహరం పండుగ అటువంటి ఓ



తర్పణాన్ని మనకు గుర్తు చేస్తుంది. మొహరం పండుగ మనకు ఆ మహనీయుల త్యాగనిరతిని ఒక్కో ఆచరణను గుర్తుచేస్తూ మనకు ఆదర్శప్రాయంగా నిలిచివున్నాయి.మొహర్రం నెలలో మొదటి పదిరోజులు ముస్లింలు ఎలాంటి ఆడంబరాలు,శుభకార్యలు చేయడానికి ఇష్టపడరు. మొహర్రం 9, 10 తేదిలలో ఉపవాసాలు పాటించి హజ్రత్ హుస్సేన్ మనశ్శాంతి కోసం ప్రార్ధన చేస్తారు.చివరి రోజు "షహదత్" నాడు తమ ఇళ్లలో తయారు చేసిన షర్బత్(తీయని క్షీర పానీయం)ను కొత్త కుండలో పోసి పిల్లలు పెద్దలకు పంచుతారు. జమ్మికుంట పట్టణంతో పాటు బిజీగిర్ షరీఫ్, మడిపల్లి, తనుగుల, వావిలాల,మాచనపల్లి, కోరపల్లి, తదితర గ్రామంలో పీర్లను (ఆలం) అషు రుఖానా (సావడి)లో ప్రతిష్టిస్తారు. అదే ప్రాంగణంలో అగ్నిగుండం (అలావా) ఏర్పాటు చేస్తారు. షహదత్ రోజున పీర్లను చెరువులో నిమజ్జనం చేస్తారు. అయితే మొహర్రం నెల పట్ల సామాన్య ప్రజల్లో కొన్ని అపోహాలు, మూఢాచారాలు నెలకొన్ని ఉన్నాయి. ఈనెల మొహర్రం పదో తేదీన హజ్రత్ ఇమామ్ హుస్సేన్, (రజి)అమరగతులైన రోజును పురస్కరించుకొని పీర్లను ఎత్తడం,మాతc చేయడం (గుండెలు బాదుకోవడం), పెడబొబ్బులు పెట్టి ఏడవడం,నిప్పుల్లో దూకడం మొదలైనవి చేస్తుంటారు. ఆయన ఏ ఉద్దేశం కోసం అయితే అమరగతి పొందారో ఆ విషయాన్ని విస్మరించి,ఇలాంటి అర్థం పర్థం లేని ఆచారాల్లో చిక్కుకుపోతున్నారు.దైవ మార్గం అమరగతి పొందిన వారు సజీవులని దివ్య ఖురాన్ లో పేర్కొనడం జరిగింది. కాబట్టి జీవించి ఉన్న వారికి మాతం (గుండెలు బాదుకోవడం) చేయకూడదు.పీర్లను ఎత్తడం ఊరేగించడం, దట్టిలు సమర్పించడం మొదలైనవి షిర్క్ (బహుదైవారాధన) కిందికి వస్తుంది.మొహర్రం నెలలో పెళ్లిళ్లు జరుపకూడదని అంటుంటారు.ఇది కూడా మూఢనమ్మకమే.అన్ని నెలలు,అన్ని దినాలు దైవానీవే,అన్ని మంచి రోజులే.ఇస్లాంలో మూఢాచా రాలకు, మూఢనమ్మకాలకు చోటు లేదు.కాబట్టి ముస్లింలు ఈ విషయాన్ని గుర్తించి వారి ధార్మిక బాధ్యతను గుర్తెరిగి మహా ప్రవక్త ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహివసల్లం చూపిన మార్గాన్ని అనుసరించినట్లయితే నిజమైన లోకకళ్యాణం జరుగుతుందని ముస్లింల నమ్మకం..

# చొప్పదండి రోడ్డు వద్ద కల్వర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన:

## రామడుగు సర్పంచ్ మోహిజ్:

**రామడుగు:నీలగిరి వార్త:**

రామడుగు మండల కేంద్రంలో చొప్పదండి వెళ్లే రోడ్డు 11వ,12వ వార్డులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన వర్షపు నీటి నిల్వకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం చొప్పదండి రోడ్డుపై మార్కండేయ స్వామి ఆలయం ముందు నూతన కల్వర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు.వర్షాకాలంలో నీరు వేగంగా వెళ్లేలా చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఈ కల్వర్ట్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు సర్పంచ్ మోహిజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోహిజ్ ఉపసర్పంచ్ పెందోట రాజు వార్డు సభ్యులు కర్ణ శ్రీలత - శ్రీనివాస్ సిరిగిరి వెంకటేష్ మేడారం అర్చన-అనిల్ నీలం అరుణ-లక్ష్మణ్ రాగం స్వప్న రవి దాదా సాహెబ్ ఆరిఫ్ మామిడి కుమార్ సామంతుల సుజాత తిరుపతి మామిడి దిలీప్ కుమార్ మామిడి శ్రావణ్ కరుపాకుల నరేష్ చెందా అనిల్ సిరికొండ సాయితేజ పల్లవి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో యూరియా కొరత

## ప్రైవేటు వ్యాపారులతో అధికారుల కుమ్మక్కు : సిపిఎం నాయకుడు దుర్గం దినకర్ ఆరోపణ

**నీలగిరి వార్త:,ఆసిఫాబాద్, జూన్ 26, 2026**



ఆసిఫాబాద్ జిల్లాలో యూరియాకు కృత్రిమ కొరత సృష్టించి ప్రైవేటు వ్యాపారులతో వ్యవసాయ అధికారులు కుమ్మక్కయ్యారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దుర్గం దినకర్ ఆరోపించారు. సొసైటీలకు యూరియా అందకుండా చేసి ఎరువుల వ్యాపారులకు కొమ్ముకాస్తున్నారని ఆయన మండిపడ్డారు.గత ఏడాది కూడా ఎరువుల వ్యాపారులు యూరియా కృత్రిమ కొరత సృష్టించడంతో రైతులు రోడ్డెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేశారని గుర్తు చేశారు. దీంతో అప్పటి జిల్లా వ్యవసాయ అధికారి సస్పెండ్ అయ్యారని తెలిపారు. అయిన ప్పటికీ ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నా జిల్లా వ్యవసాయ అధికారుల తీరులో ఎలాంటి మార్పు రాలేదని ఆయన విమర్శించారు. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే జిల్లా రైతాంగానికి మళ్లీ యూరియా కష్టాలు తప్పేలా లేవని, దీని వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని దినకర్ ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు నామమాత్రపు తనిఖీలు చేస్తున్నారే తప్ప జిల్లాలో ఏ ఒక్క ఎరువుల దుకాణదారుడిపైనా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ఆరోపించారు. "అంటే జిల్లాలో అన్ని ఎరువుల దుకాణాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నడుస్తున్నాయని అనుకోవాలా? లేక అధికారుల తనిఖీలు నామమాత్రమేనని భావించాలా?" అని ఆయన ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని రైతులకు యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని దుర్గం దినకర్ డిమాండ్ చేశారు.

# దళితుల బోనాలను గుడిలోకి రానివ్వకుండా అడ్డుకున్న గౌడ కులస్తుల పై చర్యలు తీసుకోవాలి

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కవ్వంపల్లి సతీష్.....

**నీలగిరి వార్త:,గోదావరిఖని :**

బోనాలతో వచ్చిన దళితులను ఆలయం ప్రవేశం చేయకుండా కులం పేరుతో దూషించి అడ్డుకున్న, గౌడకులస్తులపై పోలీస్ అధికారులు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు , ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కవ్వంపల్లి సతీష్ కోరారు, కుల వివక్షతతో గౌడ కులస్తులు దళితులను గుడిలోకి రానివ్వకుండా కులం పేరుతో బూతులు తిడుతూ దుర్భాషలాడిన సంఘటనపై దక్షమే పోలీస్ అధికారులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కుల వివక్ష కేసు అడ్డుకున్న కేసులను నమోదు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు, గుడిలోకి రానివ్వకపోవడం వల్ల దళితులు గుడికి దూరంగా బోనాలు సమర్పించడం బాధాకరమన్నారు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో జరిగిన సంఘటనపై తక్షణమే జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి పోలీసు ఉన్నతాధికారులు స్పందించాలన్నారు కొత్తపల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారని ఈ క్రమంలో మంగళవారం రాత్రి దళితులు కూడా బోనాలను తీసుకొని ఎల్లమ్మ ఆలయం వద్దకు చేరుకోని ఆలయం చుట్టు ప్రదర్శన చేసిన తర్వాత గుడిలోకి రావద్దని కొంతమంది చేతులు అడ్డుపెట్టి నెట్టివేశారని అన్నారు కొంతమంది గౌడ కులస్తులు దళితలను బూతులు తిట్టడంతో ఆగ్రహించిన దళితులు గుడికి దూరంగా బోనాలను సమర్పించి,గుడి ముందు దళితులు బైఠాయించి నిరసన తెలిపారని అన్నారు, కులం పేరుతో దూషించి అవమానపరిచిన గౌడ కులస్తులందరిపై ఎస్సీ ఎస్టీ



అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని పోలీసు అధికారులను కోరారు

# వాంకిడిలో ఘనంగా చత్రపతి సాహూ మహారాజ్ జయంతి

**నీలగిరి వార్త:వాంకిడి,26 జూన్ 26:**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రిజర్వేషన్ల పితామహుడు చత్రపతి సాహూ మహారాజ్ జయంతిని వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ "భారత దేశంలో అందరితో పాటు బడుగు బలహీన వర్గాలు కూడా అభివృద్ధి చెందితేనే దేశం సుభిక్షంగా ఉంటుందని భావించి, మొట్టమొదటిసారిగా తన రాజ్యంలో వారికి రిజర్వేషన్లు కల్పించిన పితామహుడు సాహూ మహారాజ్" అని కొనియాడారు.డా. బి.ఆర్. అంబేద్కర్ ఉన్నత చదువులు చదవడానికి సాహూ మహారాజ్ పూర్తి సహకారం అందించడం వల్లనే దళిత వర్గానికి చెందిన అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, 'సింబల్ ఆఫ్ నాలెడ్జ్'గా ఎదిగారని ఆయన పేర్కొన్నారు.భారత రాచరిక రాష్ట్రమైన కొల్హాపూర్ చరిత్రలో మొదటి చక్రవర్తిగా వెలుగొందిన సాహూ మహారాజ్ గొప్ప సామ్రాజ్య వాదిగా, సంఘసంస్కర్తగా మన్ననలు పొందిన యాదవ రాజు అని అశోక్ మహుల్కర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా ఆర్గనైజర్ రోషన్, భారతీయ బౌద్ధ మహా సభ మండల అధ్యక్షుడు దుర్గం దుర్గాజి, కార్యదర్శి రాంటేకే ప్రతాప్, రమాబాయి మహిళా మండలి అధ్యక్షురాలు కొబ్రోగడే గంగుబాయి, నాయకులు దుర్గం శ్రీనివాస్, మహత్మే రాజేంద్ర ప్రసాద్, రమేష్, భిక్షపతి, తిరుపతి, సురేష్, సంతోష్, జాడే వెంకటి, దర్మ, బాబు రావు, జాడే రమేష్, ఆర్. బుద్దాజి తదితరులు పాల్గొన్నారు.



# వర్షాలు పడాలని...ప్రత్యేక పూజలు..!

**హుజురాబాద్ రూరల్, జూన్ 26నీలగిరి వార్త**

హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని గ్రామ ప్రజలు భూలక్ష్మి, మహాలక్ష్మి దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు చప్పులతో గ్రామ ప్రజలు, రైతుల శ్రేయస్సు కోసం, పంటల సమృద్ధి కోసం నీళ్ల అభిషేకం చేశారు. ఇటీవల వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మంచి వర్షాలు కురవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని దేవతలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సోదర భావానికి ప్రతీక మొహర్రం

## మొహర్రం వేడుకల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి.

**జగిత్యాల జిల్లా ప్రతినిధి : నీలగిరి వార్త జూన్ 26 :**

మొహర్రం సందర్భంగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం ధర్మపురిలో నిర్వహించిన మొహర్రం వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని నంది చౌరస్తాలో పీరీలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా హిందూ, ముస్లీంలు సోదర భావంతో కలిసి పీర్ల పండుగ జరుపుకుంటారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో భవిష్యత్తు తరాల కోరకు ఇదే సంస్కృతిని కొనసాగించాలని మంత్రి కోరారు.

